మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

Star Facilities with Economic Price @ 1399/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, శనివారం 07-09-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 312 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# సంక్షేమ రాజ్యమే ధ్యేయం



- స్టేజ్ 3లో ఉన్న కిడ్నీ బాధితులకు రూ.5 వేల పెన్షన్
- సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన
- గడపగడపకూ నాణ్యమైన బియ్యం పంపిణీకి శ్రీకారం
- మంచినీటి తాగునీటి సరఫరాకు శ్రీకారం
- మీ ఆశీర్వాదం వల్లే సీఎం అయ్యాను
- ప్రతిమాట గుర్తుపెట్టుకున్నా
- పాదయాత్రలో చెప్పిన హామీలు నెరవేరుస్తున్నా
- మత్స్యకారుల కోసం ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు
- తిత్లీ బాధితులకు చెక్కుల పంపిణీ
- యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టులు పూర్తిచేస్తాం
- సీఎం జగన్ వరాల జల్లు

పలాస/శ్రీకాకుళం : కిడ్నీ వ్యాధి బాధితులకు స్టేజ్-3 నుంచే పెన్షన్ అమలు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం స్టేజ్-5లో డయాలసిస్ పేషెంట్లకు ఇస్తున్న రూ. 10 వేల పెన్షన్‌తో పాటు, స్టేజ్-3లో ఉన్న వారికి కూడా రూ. 5 వేల పెన్షన్ అందజేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా డయాలసిస్ పేషెంట్లకు సహాయంగా ఉండేందుకు హెల్త్ వర్కర్లను నియమిస్తామని, బాధితులతో పాటు వారికి కూడా ఉచిత బస్సు పాసులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఉద్దానం కిడ్నీ బాధితులను ఆదుకునేందుకు పలాసలో నిర్మించనున్న 200 పడకల కిడ్నీ సూపర్ స్పెషాలిటీ, రీసెర్చ్ ఆసుపత్రికి సీఎం జగన్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం గడప గడపకూ నాణ్యమైన రేషన్ బియ్యం సరఫరాకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో చెప్పినట్లుగా కిడ్నీ బాధితుల కష్టాలు తీరుస్తానన్న మాటను ఈరోజు నిలబెట్టుకున్నానని పేర్కొన్నారు. ఇదంతా ప్రజల ఆశీర్వాదం వల్లే సాధ్యమైందని తమ పార్టీని 151 స్థానాల్లో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిగా వందరోజుల పాలన ముగించుకుని మేనిఫెస్టోలో పేర్కొన్న ఒక్కో హామీని నెరవేరుస్తున్నందుకు తరువాయి 2లో..



మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రి హోదాలో శ్రీకాకుళం జిల్లాలో అడుగిడిన జగనన్నకు హృదయ పూర్వక స్వాగతం పలుకుతున్న శ్రీకాకుళం వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీనివాస్



విశాఖ విమానాశ్రయంలో సీఎం జగన్‌కు సాదర స్వాగతం.. వీడ్కోలు..

## న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ఫ్లాట్‌ఫాం-8లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ ప్రయాణికులు ఒక్కసారిగా భయంతో పరుగులు తీశారు. కాగా స్టేషన్‌లో నిలిచి ఉన్న ఛండీఘడ్-కొచువెల్లి ఎక్స్‌ప్రెస్ బోగీల నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా అక్కడ నుంచి ప్రయాణికులను అక్కడ నుంచి తరలించారు. అయితే ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ ముష్కాన్



అమరావతి : డీజీపీ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఆపరేషన్ ముష్కాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 690 టీమ్‌లు పాల్గొన్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు, హోటళ్లు, థియేటర్లలో ఈ కార్యక్రమాన్ని తరువాయి 2లో..

## జాబిలిపై అడుగిడనున్న విక్రమ్

- నేడే చంద్రయాన్-2 ల్యాండింగ్
- ప్రపంచ వ్యాప్తంగా ఉత్కంఠ
- ఇస్రోకు హాజరుకానున్న ప్రధాని మోదీ
- ఇస్రో చీఫ్ శివన్



శ్రీహరికోట: 'చంద్రయాన్-2'లోని విక్రమ్ ల్యాండర్‌ను జాబిల్లిపై ఇంతకు ముందు ఎవరూ వెళ్లని ప్రదేశంలో ల్యాండ్ చేయనున్నామని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ కె.శివన్ శుక్రవారం తెలిపారు. విక్రమ్ మృదువుగా ల్యాండింగ్ అవుతుందనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. చంద్రుడిపై 'విక్రమ్' ల్యాండర్ పాదం మోపే క్షణం కోసమే ఎదురు చూస్తున్నామని చెప్పారు. శనివారం తెల్లవారుజామున 'చంద్రయాన్-2'లోని విక్రమ్ మాడ్యూల్ విజయవంతంగా, సురక్షితంగా ల్యాండింగ్ అయ్యేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'మేము తరువాయి 2లో..

### చంద్రయాన్-2 ప్రత్యేక క్షణాలను అంతా వీక్షించండి



*భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'చంద్రయాన్-2' ప్రయాణం చివరి ఘట్టానికి చేరుకోవడంతో ఇటు దేశవ్యాప్తంగానే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ల్యాండర్ 'విక్రమ్' జాబిల్లిపై మరి కొద్ది గంటల్లోనే కాలుమోపనుంది. ఈ ఉద్విగ్న క్షణాలు దగ్గరపడుతున్న నేపథ్యంలో చంద్రయాన్ ప్రత్యేక క్షణాలను వీక్షించి, అందుకు సంబంధించిన ఫోటోలు, అనుభూతులను తనతో షేర్ చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారంనాడు వరుస ట్వీట్లలో దేశ ప్రజలను కోరారు. శనివారం తెల్లవారుజామున 1.55 గంటలకు విక్రమ్ ల్యాండర్‌ను జాబిల్లిపైకి విజయవంతంగా చేర్చిన 4 గంటల తర్వాత... సుమారు 5.30 నుంచి 6.30 మధ్య అందులోంచి ప్రజ్ఞాన్* తరువాయి 2లో..

## భూబకాసురులను వదలొద్దు

### సిట్ దర్యాప్తు వేగవంతం చేయాలి
### సీఎం జగన్‌కు గంటా లేఖ



విశాఖపట్నం: ఏపీ సీఎం వైఎస్ జగన్‌కు టీడీపీ నేత గంటా శ్రీనివాస రావు లేఖ రాశారు. విశాఖ భూ కుంభకోణంపై సిట్ ఏర్పాటు చేయాలని కోరారు. అక్రమాలకు పాల్పడింది ఎవరైనా వదలొద్దని కోరారు.

టీడీపీకి చెందిన కీలక నేత గంటా శ్రీనివాస రావు ఏపీ సీఎం జగన్‌కు లేఖ రాశారు. విశాఖ భూ కుంభకోణంపై సిట్ దర్యాప్తును తిరిగి ప్రారంభించాలని తరువాయి 2లో..



Star Facilities with Economic Price @1399/-
Centrally located with good hospitality
- 32 " LED TV with USB drive
- E-Safe Locker
- Coffee / Tea Maker
- WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Lift facility
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

## మత్స్యకారుల అభివృద్ధికి రూ.25 వేల కోట్లు

### కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ వెల్లడి

విశాఖపట్నం: దేశంలో ఉన్న మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 25 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ వెల్లడించారు. శుక్రవారం నోవోటెల్ హోటల్‌లో బోటు యజమానులు, హేచరీ ఓనర్లు, రొయ్య చెరువులు చేస్తున్న యజమానులు, సెంట్రల్ ఫిషరీస్ ఇనిస్టిట్యూషన్స్ అధికారులతో (మత్స్య కేంద్ర ప్రభుత్వ సంస్థలు) ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ శాఖకు మంత్రిత్వ శాఖ ఎలా ఉన్నదో అదే విధంగా మత్స్య శాఖకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆదేశాలపై దేశంలో ఉన్న మత్స్యకార గ్రామాలు, వారి స్థితి గతులను తెలుసుకొనేందుకు వివిధ జిల్లాలు, రాష్ట్రాల్లో పర్యటనలో భాగంగా విశాఖపట్నంలో పర్యటించడం జరుగుతుందని వివరించారు. సముద్రంలో మత్స్య సంపద ఉన్నదని, దానిని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ పై డీజిల్, తదితరమైనవి ఇస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల అభివృద్ధికి నిధులు అడిగినట్లు తరువాయి 2లో..

## జింబాబ్వే మాజీ అధ్యక్షుడు రాబర్ట్ ముగాబే కన్నుమూత



హరారే: జింబాబ్వే మాజీ అధ్యక్షుడు రాబర్ట్ ముగాబే (95) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. సింగపూర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారు. జింబాబ్వేకి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత తొలితరం నాయకుల్లో ముగాబే ఒకరు. ఆఫ్రికాలో శక్తివంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. మూడు దశాబ్దాలపాటు జింబాబ్వేను పరిపాలించిన ముగాబేను 2017లో సైనిక చర్య ద్వారా అధ్యక్ష పదవి నుంచి తరువాయి 2లో..

# సంక్షేమ రాజ్యమే ధ్యేయం



( మొదటి పేజీ తరువాయి )

ఆనందంగా ఉందన్నారు. కిడ్నీ బాధితులకు 10 వేల పెన్షన్ ఇచ్చే ఫైలుపై తొలి సంతకం చేశానని గుర్తుచేశారు. కిడ్నీ బాధితుల కోసం నిర్మిస్తున్న ఆస్పత్రిలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. కిడ్నీ బాధితులకు అన్ని విధాలుగా తోడుగా ఉంటామని... నాణ్యమైన మందులు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. సమస్యకు మూల కారణాన్ని అన్వేషించి వ్యాధులు రాకుండా ఉండేందుకు ఉద్దానం ప్రాంతమంతా మంచినీటి తాగునీటి సరఫరాకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పలాస, ఇచ్ఛాపురం మొత్తం అన్ని గ్రామాల్లో నేరుగా ఇంటి వద్దకే తాగునీటిని అందించే కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తున్నానని తెలిపారు.

**తిత్లీ తుఫాను బాధితులకు చెక్కు పంపిణీ**

పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చినట్లుగా తిత్లీ బాధితులకు పరిహారం పెంచుతున్నామని సీఎం జగన్ ప్రకటించారు. ఒక్కో కొబ్బరి చెట్టుకు రూ. 1500 నుంచి 3 వేల రూపాయలకు పెంచుతున్నట్లు తెలిపారు. అదే విధంగా జీడితోట హెక్టారుకు పరిహారాన్ని రూ. 30 వేల నుంచి రూ. 50 వేలకు పెంచుతున్నామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం నుంచే చెక్కుల పంపిణీ మొదలవుతుందని వెల్లడించారు.

మత్స్యకార్మికుల కోసం ఫిషింగ్ జెట్టీ

ఆ రోజు పాదయాత్రలో మత్స్యకార సోదరులు ఫిషింగ్ జెట్టీ కావాలని అడిగారు. ఆ ఆలోచనను గత పాలకులు పట్టించుకోలేదు. వారి సమస్యలు విని నేనున్నానంటూ నాడు భరోసా ఇచ్చాను. ఈ రోజు మంచినీళ్లపేట, నువ్వులరేవులో ఫిషింగ్ జెట్టీ పెడుతున్నాం. దీంతో పాటు మత్స్యకార సోదరుల కోసం జెట్టీ నిర్మాణంతో పాటు అక్కడే అన్ని వసతులు కల్పిస్తాం. పరిశుభ్రమైన వాతావరణంతో కూడిన హాలు ఏర్పాటు చేస్తాం. షెడ్డులు, బాత్రూరూంలు నిర్మిస్తాం. మార్కెట్ చేసుకునేందుకు అనుమతినిస్తాం. కోల్డు స్టోరేజీలు అందుబాటులోకి తెస్తాం అని సీఎం జగన్ తెలిపారు. అదేవిధంగా మత్స్యకార్మిక దినోత్సవం సందర్భంగా పడవలు, బోట్లు ఉన్న మత్స్యకార్మికులకు రూ.10వేల చొప్పున ఇవ్వబోతున్నామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఈ పథకం తీసుకువచ్చామని పేర్కొన్నారు.

హామీలు నెరవేర్చి చూపిస్తున్నా..

వంశధార నదిపై నేరేడు వద్ద బ్యారేజీ కట్టడంతో పాటు యుద్ధప్రాతిపదికన పనులు జరిగేందుకు చర్యలు తీసుకుంటాం. మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ ప్రాజెక్టును పరుగులు తీయిస్తా.. మీ అందరికీ హామీ ఇస్తున్నా. అదే విధంగా సెప్టెంబరు చివరికల్లా సొంత ఆటో, ట్యాక్సీ నడుపుకొంటున్న వారికి రూ. 10 వేలు ఇస్తాం. అవ్వాతాతల పెన్షన్ కూడా



సగటున 3 రెట్లు పెంచి వారిని ఆదుకుంటాం. అవ్వాతాతలకు రూ. 2250 పెన్షన్ ఇస్తున్నాం. అక్టోబరు 15న రైతు భరోసా పథకం కింద రూ. 12500 ఇస్తాం. 100 రోజుల్లోపే 4 లక్షల ఉద్యోగాలు ఇస్తున్నాం. లంచాన్ని, అవినీతిని అరికట్టేందుకు గ్రామ వాలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చాం. ప్రతీ ప్రభుత్వ పథకాన్ని ఇంటింటికీ డోర్ డెలివరీ చేస్తాం. డిసెంబరు 21న చేనేత కుటుంబాలకు నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి రూ. 24 వేలు అందజేస్తాం. అదేవిధంగా జనవరి 26న అమ్మఒడి పథకం ప్రారంభిస్తాం.

ఉగాది రోజు అక్కాచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు ఇస్తాం. ఏప్రిల్ 2న శ్రీరామనవమి సందర్భంగా వైఎస్సార్ పెళ్లి కానుక పథకం అమలు చేస్తాం. అలాగే సున్నావడ్డీ పథకం ద్వారా డబ్బు మొత్తాన్ని నేరుగా అక్కాచెల్లెమ్మల అకౌంట్‌లో వేస్తాం. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 19 చట్టాలు తెచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు గత పాలకులు మాటలు చెప్పి మభ్యపెట్టారు. అందుకు భిన్నంగా నేను ఇచ్చిన హామీలను నేరవేర్చి చూపిస్తున్నా. నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం వారికే కేటాయించేలా చట్టం తెచ్చాము అని సీఎం జగన్ తన పాలనలో అమలు చేస్తున్న, చేయనున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.



## మొదటి పేజీ తరువాయి

### జాబిలిపై అడుగిడనున్న విక్రమ్

చేయాల్సినందంతా చాలా కట్టుదిట్టంగా చేశాం. రాత్రి రాబోయే ఫలితం కోసం ఎదురుచూస్తున్నాం. చంద్రయాన్-2 తుది ఘట్టం చూసేందుకు ప్రధాని మోదీ కూడా స్వయంగా వస్తుండటంతో ఇది చాలా పెద్ద ఈవెంట్ కానుంది' అని మీడియాతో మాట్లాడుతూ శివన్ అన్నారు. కాగా, చంద్రయాన్ ప్రత్యేక క్షణాలను వీక్షించి ఆ ఫోటోలను తనతో షేర్ చేసుకోవాలని, వారిలో కొన్నింటికి రీట్వీట్ చేస్తానని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం వరుస ట్వీట్లలో దేశ ప్రజలను కోరారు.

### చంద్రయాన్-2 ప్రత్యేక క్షణాలను అందరూ వీక్షించండి

రోవర్ వెలుపలికి వస్తుంది. అయితే విక్రమ్ చంద్రుడిపై నెమ్మదిగా దిగడానికి పావుగంట పడుతుంది. ఇది అత్యంత క్లిష్టమైన ల్యాండిగ్ కావడంతో దీనిని '15 మినిట్స్ ఆఫ్ టెర్రర్'గా వ్యవహరిస్తారు. శాస్త్రజ్ఞుల కృషి ఫలించి, అంతా సజావుగా జరిగేతే విక్రమ్ మృదువుగా చంద్రుడిపై ల్యాండ్ అవుతుంది. ఇంతవరకూ అలా సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన ఘనతను దగ్గించుకున్న అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన ఇండియా చేరుతుంది.

మీ ఫోటోలు షేర్ చేయండి...రీట్వీట్ చేస్తా...

'భారత అంతరిక్ష పరిశోధనా కార్యక్రమాల చరిత్రలోనే అసాధారణ ప్రయోగమిది. చివరి ఘట్టాన్ని బెంగళూరు ఇస్రో సెంటర్‌లో ప్రత్యక్ష్యంగా వీక్షించేందుకు ఎంతో ఉత్సుకతతో ఉన్నాను. ఈ ప్రత్యేక క్షణాలను వీక్షించేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన యువకులు కూడా హాజరవుతున్నారు. వారిలో భూటాన్‌కు చెందిన యువకులు కూడా ఉన్నారు' అని మోదీ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు.

2019 జూలై 22న 'చంద్రయాన్-2' ప్రయాణం మొదలుపెట్టినప్పటి నుంచి అప్‌డేట్స్ అన్నీ ఎప్పటికప్పుడూ తెలుసుకుంటూ ఉన్నానని, భారతీయుల ప్రతిభ, స్ఫూర్తికి ఈ మిషన్ ఓ ఉదాహరణగా నిలుస్తుందని, ఈ మిషన్ విజయవంతం కావడం వల్ల కోట్లాది భారతీయులకు ప్రయోజనం చేకూరుతుందని మరో ట్వీట్‌లో మోదీ తెలిపారు. మన శాస్త్రవేత్తల అసాధారణ ప్రతిభకు నిదర్శనంగా నిలిచే ఈ ప్రయోగం చివరి ఘట్టాన్ని అంతా వీక్షించి అందుకు సంబంధించిన ఫోటోలను తనతో షేర్ చేసుకోవాలని, వాటిలో కొన్నింటికి తాను రీట్వీట్ చేస్తానని మోదీ ట్విటర్ ద్వారా కోరారు.

### భూబకాసురులను వదలొద్దు

కోరారు. ఈ కుంభకోణంపై దర్యాప్తు చేయాలని చంద్రబాబు హయాంలోనూ గంటా డిమాండ్ చేశారు. అదే విషయాన్ని గుర్తు చేసిన గంటా.. మరోసారి ఈ కుంభకోణంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని సీఎంను కోరారు. భూఅక్రమాలకు పాల్పడింది ఎంతటి వారైనా వదలొద్దని ఆయన జగన్‌ను కోరారు. ఈ వ్యవహారంలో పరోక్ష ప్రమేయం ఉన్నా చర్యలు తీసుకోవాలన్నారు.

వాస్తవానికి విశాఖ భూ కుంభకోణంలో పలువురు రాజకీయ నాయకుల పేర్లు వినిపించాయి. అందులో మాజీ మంత్రి గంటా, ప్రస్తుత మంత్రి అవంతి శ్రీనివాసరావుల పేర్లు కూడా వినిపించాయి. అనేక మంది అధికారుల పాత్ర కూడా ఉన్నట్టుగా తేల్చారు. సిట్ దర్యాప్తు చాలాకాలం కొనసాగింది.

అయితే దర్యాప్తులో ఏం తేలిందనేది మాత్రం ప్రభుత్వం బయటపెట్టలేదు. దీంతో ఈ భూకుంభకోణం మిస్టరీగానే మారింది. తాజాగా గంటా లేఖతో ఈ వ్యవహారం మరోసారి తెరమీదికి వచ్చింది. గంటా శ్రీనివాస రావు వైఎస్‌ఆర్సీపీలో చేరతారని కొద్ది రోజుల క్రితం ప్రచారం జరిగింది. దీనిపై అవంతి శ్రీనివాసరావు స్పందిస్తూ.. గంటా అసలు మనిషే కాదంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయన్ను రాజకీయాల్లోకి తీసుకొచ్చిన అయ్యన్నకే సున్నం పెట్టారన్నారు. తనను కూడా గంటా మోసం చేయాలని చూశారని ఆరోపించారు. తాను తలుచుకుంటే గంటా శ్రీనివాసరావు వైజాగ్‌లో అడుగుపెట్టలేడన్నారు. ఈ నేపథ్యంలో విశాఖ భూకుంభకోణంపై సిట్ విచారణ కోరుతూ సీఎంకు గంటా లేఖ రాయడం గమనార్హం.

### జింబాబ్వే మాజీ అధ్యక్షుడు రాబర్ట్ ముగాబే కన్నుమూత

దించేశారు. 1924న ఫిబ్రవరి 21న నాటి రొడేసియాలో ముగాబే జన్మించారు. 1964లో రొడేసియా ప్రభుత్వాన్ని విమర్శించినందుకు గానూ ఎలాంటి విచారణ లేకుండా ఆయనను దశాబ్ద కాలానికి పైగా జైల్లో నిర్బంధించారు. 1973లో ఆయన జైల్లో ఉండగానే జింబాబ్వే ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ (జాను)కి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. జింబాబ్వేకి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన.. 1980లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1987లో ప్రభుత్వాన్ని రద్దు చేసి.. అధ్యక్షుడిగా పీఠమెక్కారు.

### మత్స్యకారుల అభివృద్ధికి రూ.25 వేల కోట్లు

తెలిపారు. శాసన మండలి సభ్యులు పి.వి.ఎన్. మాదవ్ మాట్లాడుతూ పూడిమడక, భీమిలి, మంగమారిపేటలలో తక్షణమే జట్టీలు నిర్మించాలని మంత్రిని కోరారు. మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్స్యకార సంఘాల ప్రతినిధులు పి.సి. అప్పారావు మాట్లాడుతూ మత్స్యకార సమస్యలను మంత్రికి వివరించారు. నీలకంఠం మాట్లాడుతూ పాకిస్తాన్ జైల్లో ఉన్న శ్రీకాకుళం జిల్లా మత్స్యకారులను విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులను ఎస్.టి.లుగా గుర్తించాలని కోరారు. దాసు మాట్లాడుతూ ఫిషింగ్ హ్ధర్బర్ లో పారిశుద్ధ్యం బాగోలేదని, పోలరాజు మాట్లాడుతూ మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, ట్యూనా చేపలకు గిట్టుబాటు ధర లభించడం లేదని చెప్పారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ కమీషనర్ రాంశంకర్ నాయక్, మత్స్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. పలువురు మత్స్యకారులు వినతులను మంత్రికి అందజేశారు.

అనంతరం ఫిషింగ్ హార్బర్ ను మంత్రి సందర్శించారు. హార్బర్ కు ఎన్ని టన్నులు చేపలు వస్తున్నాయి, ఎన్ని టన్నులు ఎగుమతి చేస్తున్నారు, ఎన్ని టన్నుల చేపలను ఎండబెడుతున్నారు, తదితర అంశాలపై మత్స్యకార సంఘాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో పోర్టు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ ముష్కాన్

నిర్వహించారు. మొత్తం 1371 మంది వీధి బాలలను, బాల కార్మికులను గుర్తించిన పోలీసులు 286 మందిని వారి తల్లిదండ్రులకు అప్పజెప్పి కౌన్సిలింగ్ ఇచ్చారు. మిగిలిన వారిని చైల్డ్ కేర్ హోమ్‌లకు తరలించారు. కాగా చైల్డ్‌లైన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహకారంతో మిగిలిన బాల బాలికలను వారి ఇంటికి చేర్చుతామని డీజీపీ గౌతమ్ సవాంగ్ తెలిపారు. పిల్లలను బడికి పంపకుండా పనికి పంపితే చర్యలు తప్పవని తల్లిదండ్రులను హెచ్చరించారు.

## వేములపూడి పంచాయతీలో 510 మంది ఇళ్లకు అర్హులు



నర్సీపట్నం: మండలంలోని మేజర్ పంచాయతీ వేములపూడి లో 510 మంది ఇళ్లకు అర్హులని వాలంటీర్లు గుర్తించినట్లు విలేజ్ రెవెన్యూ అధికారులు పి మాణిక్యాలరావు, జి ఎస్ రాజు, పంచాయతీ పరిపాలనాదికారి దేవాడ సంజీవ రావు "విజయభాను" ప్రతినిధికి తెలియజేశారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్లు అర్హుల జాబితాను అధికారుల పర్యవేక్షణలోనే ఆన్లైన్లో పొందుపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. మండల తహశీల్ధార్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామన్నారు.

అర్హులందరినీ గుర్తించామని ఇంటింటి సర్వే లో పక్కా సమాచారాన్ని సేకరించారని విఆర్వోలు తెలియజేశారు.

## నా "రూటే "సెపరేటు ... ఎంత చక్కని దారి ! మరీ



దేవరాపల్లి : మండల కేంద్రం ,మేజరు పంచాయతీ దేవరాపల్లి కి చెందిన చెత్త సంపద కేంద్రానికి వెళ్లే రహదారి అధ్వన్నంగా తయారయ్యింది. చెత్త సంపద కేంద్రానికి, దేవరాపల్లి గ్రామవాసులు స్మశానానికి వెళ్లే దారి కూడా ఇదే. ఈ దారిని సిమెంట్ రోడ్డు గా మార్చాలని గత ప్రభుత్వంలో నాయకులు, అధికారులు మల్లగుల్లాలు పడి మర్చిపోయారు ఏమో గానీ, చెత్త సంపద కేంద్రం ప్రారంభమై ఏడు నెలలు కావస్తున్నా ఈ రహదారికి మోక్షము లేదని స్థానికులు వాపోతున్నారు .సంపద కేంద్రానికి సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని జిల్లా అధికారులు ఆదేశించిన మండల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని స్థానికులు ఆరోపిస్తున్నారు .ఇదిలా ఉండగా చెత్త సంపద కేంద్రంలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు ప్రతి రోజూ గ్రామంలో సేకరించిన తడి ,పొడి చెత్తలను డస్టుబిన్లతో రిక్షాల ద్వారా ఈ రహదారిలో తోసికొనిరావడం ఇబ్బందిగా ఉండని వారు అవేదన వ్యక్తం చేశారు.ప్పటికైనా మండల అధికారులు స్పందించి ఈ రహదారి బాగుకు చర్యలు చేపట్టాలని కొరారు.

## రాధాకృష్ణ స్త్రీ సమాజ భవనంలో రాధాష్ణమి వేడుకలు



యలమంచిలి : రాధాష్ణమి సందర్భంగా యలమంచిలి భవనం వీధిలోని రాధాకృష్ణ స్త్రీ సమాజం గౌడ జోగమాంబ భవనంలో శుక్రవారం రాధాకృష్ణల పూజా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు రాధాకృష్ణ స్త్రీ సమాజం కార్యదర్శి భాగ్యవతి ఆధ్వర్యంలో సామూహిక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు శిష్టా బుచ్చి శాస్త్రీ పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంప్




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక శివారున గల శాంతి వర్దన వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం రోటరీయన్ బొడ్డు నూకరాజు సంస్మరణార్దం శాంతి వర్దన మానసిక వికలాంగుల ఆశ్రమ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ అన్నవరం వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసారు.వీరికి రోటరీ డా.శ్రీకాంత్ విద్యార్థులు అందరికి పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులకు ఉచితంగా రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసారు.అదేవిధంగా పిల్లలకు బిస్కెట్లు,ఆపిల్ పండ్లు కూడా పంపిణీ చేసారు.అలాగే స్దానిక రాజరాజేశ్వరి లాడ్జి అధినేత పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ అన్నవరం ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్,సెక్రటరీ ఆర్.యస్.భాస్కరరావు మరియు రోటరీ క్లబ్ సభ్యులు గంటసాల. వెంకట్, సరమర్ల మధుబాబు, వీర్ల సూరి బాబు, దాసరి.శంకర్,కె.సత్య ప్రసాద్, మార్నీడి.గంగాధర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పంపా రిజర్వాయర్‌లో మహిళ అనుమానాస్పద మృతి



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం పంపా రిజర్వాయర్ లో అనుమాన స్పదంగా మృతిచెంది నీటిపై తేలిన ఒక మహిళ శవం స్థానికంగా సంచలనాన్ని రేపింది. తొండంగి గ్రామానికి చెందిన రాయుడు.అరుణ అనే ఆమె రిజర్వాయర్ ప్రక్కనే ఉన్న రెస్టారెంట్ లో పనిచేస్తుంది.ఆమె మూడు రోజుల నుండి ఇంటికి రాకుండా కనిపించకుండా పోయిందంటూ వాళ్ళబంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొండంగి పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. పిర్యాదులో పేర్కొన్న ప్రకారం భర్త లేక ఇద్దరు పిల్లలతో జీవిస్తున్న అరుణకు అదే గ్రామానికి చెందిన పిల్లి.శ్రీను అనే ఆసామీతో వివాహేతర సంబంధం ఉన్నట్లు ఈ క్రమంలో తనను కాదని వేరే వ్యక్తితో తరచు ఫోన్ లో మాట్లాడుతూ తననూ నిర్లక్ష్యం చేస్తోందని వారిరువురు మధ్య తగువులు జరిగినట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా శుక్రవారం పంపా నదిలో మహిళ శవం తేలి ఉందంటూ గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు తుని సిఐ కిశోర్ బాబు తన సిబ్బందితో వచ్చి శవాన్ని మిస్సింగ్ కేసుగా నమోదు అయిన అరుణ గా గుర్తించి ఆ సమాచారమును వాళ్ళ బంధువులకు అందించారు.అయితే ఆమె ఈ నెల 2వ తేదీన ఆమె పనిచేస్తున్న రెస్టారెంట్ కు వెళ్లి గొడవ పడిందని,ఆ గొడవ కారణంగా పిల్లి.శ్రీను ఆమెను నీళ్లలోకి తోసి ఉంటాడని బంధువులు ఆరోపిస్తున్నారు.అయితే తొండంగి విఆర్వో సత్తిబాబు సమక్షంలో తొండంగి ఇంచార్జి ఎస్సై శివప్రసాద్ సిబ్బందితో కలిసి శవాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు సిఐ కిషోర్ బాబు తెలిపారు.

## చంద్రయాన్‌తో విజయవంతం కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు

యలమంచిలి : ఇస్ట్రో ఎంటో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ - 2 నలుబది ఎనిమిది రోజుల ప్రయాణం విజయ వంతం కావాలని కోరుతూ మర్రిబంద మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూరపాటి వినోద్‌కుమార్ అద్వర్యంలో ఆ పాఠశాల విద్యార్థులు, పాఠశాల నిర్వహణ కమిటి ఛైర్మన్, సభ్యులతో మర్రిబందలో పకార్డులు పట్టు కొని ర్యాలి నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఎర్పాటు చేసిన వరసిద్ధి వినాయక మండపానికి వెళ్ళి ప్రపంచ మేధావుల చూపు మన వైపు తిరిగేలా భారత కీర్తి ప్రతిష్ట మరింత ఇనుమడించేలా చూడాలని ప్రార్థనలు చేశారు.

# ఫోటోగ్రఫీకి ప్రభుత్వ ప్రోత్సాహం

- పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సూచనలు స్వీకరిస్తాం
- వైజాగ్ కన్వెర్షన్ సెంటర్‌లో ఘనంగా ఫోటోఎగ్జిబిషన్ ప్రారంభం
- రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖ సిటీ : ఆధునికయుగంలో కూడా ఫోటోగ్రఫీకి ఏమాత్రం ఆదరణ తగ్గలేదని రాష్ట్ర పర్యాటక, క్రీడలు, భాషా సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఇక్కడ మధురవాడ వైజాగ్ కన్వెర్షన్ సెంటర్‌లో మూడు రోజుల ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ మంత్రి ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫోటోగ్రఫీని రాష్ట్ర ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తుందన్నారు. ఇటువంటి ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయడం వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి అవకాశం కల్గుతుందన్నారు. ఫోటో ఎగ్జిబిషన్‌కు అవసరమైన వేదికలు విశాఖలో భవిష్యత్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎగ్జిబిషన్‌ల్ స్టాల్స్‌ను ఆసక్తిగా తిలకించారు.

గౌరవ అతిథులుగా హాజరైన వి.యం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబులు మాట్లాడుతూ ప్రతిఏటా క్రమం తప్పకుండా అంతర్జాతీయ స్థాయిలో ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు స్టాల్స్ యజమనులను వీరు అభినందించారు. విశాఖ వేదికగా మరన్ని ఎగ్జిబిషన్‌లు సెమినార్లు ఏర్పాటు కావల్సిన అవశ్యకత వుందన్నారు. విశాఖ ప్రొఫెసనల్ ఫోటోగ్రాఫర్స్ & వీడియోగ్రాఫర్ సౌజన్యంతో ఈ ఎగ్జిబిషన్‌ను ఫోటోట్రేడ్ ఫేర్ 2019 పేరిట ఫోటోటెక్ సంస్థ ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు బెహరా భాస్కరరావు వుడా మాజీ ఛైర్మన్ టి.ఎస్. ఎన్. రాజు (రవి), ఫోటోగ్రాఫర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాదాల రమేష్, విశాఖ అధ్యక్ష, కార్యదర్ములు బెహరా కృష్ణ ప్రసాద్, ఆనంద్, కోశాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, మట్ట లోకేశ్‌కుమార్‌తో పాటు పెద్దఎత్తున ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్, సందర్మకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సన్మానించారు.

# షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల గుండెల్లో గూడుకట్టుకోండి

చోడవరం : ఏళ్ళ తరబడి ఎదుగు బొదుగులేని షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను నెరవేర్చి వారి మనస్సులో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చిరస్థాయిగా నిలచిపోవాలని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీని కోరారు. ఫ్యాక్టరీ ఆవరణలో నిర్వహించిన ఎమ్మెల్యే అభినందన సమావేశంలో రామునాయుడు మాట్లాడుతూ ఫ్యాక్టరీలో గత 25-30 ఏళ్ళ నుంచి పనిచేసిన వారి నెలవారి జీతం 20 వేలు లోపేనని, అది కూడా నెలనెల ఇచ్చే పరిస్థితి లేదని, ఎమ్మెల్యే చొరవ తీసుకుని కార్మికులకు వేతన సవరణ, సకాలంలో జీతాలు అందేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే ఫ్యాక్టరీలో కార్మికులకు హెల్త్ కార్డులు ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఫ్యాక్టరీ ఆర్థిక ఒడిదుడుకుల వలన మెటీరియల్ సప్లై లేక మరమ్మతులు జరగడం లో జాప్యం జరుగుతోందని, రైతుల చెరకు పేమెంట్లు ఇబ్బందికరంగా మారాయని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరుతూ వినతి పత్రం అందచేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.ఎస్.నాయుడు, అధ్యక్షులు రాయి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. eT-CMSWAT-DIET-15-2019

**పని పేరు:** డివిజనల్ రైల్వే హాస్పిటల్/ ఈస్ట్ కోస్ట్ రైల్వే/వాల్తేరు నందలి లోపల ఉండే రోగులు కొరకు ఆహారం (డైట్)ను LOA జారీ తేదీ నుండి 02 (రెండు) సంవత్సరాల కాలంపాటు సరఫరా చేయు ఏర్పాటు.

ప్రకటిత విలువ: ₹45,91,944/-, బయానా: ₹ 91,800/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-, పని పూర్తి చేయు కాలం: 24 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 11.09.2019.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 25.09.2019న 1500 గంటలకు.

మాన్యువల్ ఆఫర్లు ఈ టెండరుకు అనుమతించబడవు. మరియు ఏవైనా అట్టి మాన్యువల్ ఆఫర్లు అందినచో తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సీనియర్ డివిజనల్ ఆపరేషన్ మేనేజర్ (H&FW), వాల్తేరు

PR-350/K/19-20



सत्यमेव जयते

**భారత ప్రభుత్వం**

**సామాజిక న్యాయం & సాధికార మంత్రిత్వ శాఖ**

**సామాజిక న్యాయం & సాధికార మంత్రిత్వ శాఖ విభాగం**

**వయోశ్రేష్ట సమ్మాన్ (వరిష్టపౌరుల - జాతీయ పురస్కారాలు - 2019)**

**ఎంపిక చేయబడిన ప్రత్యేక కేటగిరీలు (తరగతులు)**

సామాజిక న్యాయము & సాధికారత విభాగం వారు దిగువ పేర్కొన్న కేటగిరీలలో జాతీయ పురస్కారాలు - 2019న ఎంపిక నిమిత్తమై మరోసారి ప్రతిపాదనలను స్వీకరిస్తున్నారు.

| కేటగిరీ నెం. | కేటగిరీ | వివరణ/అర్హత | జారచేయు అవార్డులు |
|---|---|---|---|
| సంస్థాగత కేటగిరీ | | | |
| 6 | వరిష్ట పౌరులు సమగ్ర వికాసానికి, సంక్షేమానికి కృషి చేస్తున్న, ప్రోత్సహిస్తున్న ఉత్తమ ప్రైవేటు రంగ సంస్థలు | కార్పొరేట్ గృహ సముదాయాలు అందులోని సామాజిక సమస్యలు అధిగమించి ఆర్థిక వనరులను పెంచే ఉపాధి వారి నైపుణ్యాలు, సామర్థ్యాలను అనుభవాన్ని ఉపయోగించుకుని సామాజిక పరంగా వైద్య, మౌళిక వసతుల కల్పన, సీనియర్ సిటిజన్స్ (వరిష్ట పౌరుల) ప్రయోజనార్థం చేసే ప్రధాన వ్యాపార రంగ సంస్థ. | (ఎ) సైటేషన్<br>(బి) మొమెంటో |
| వ్యక్తిగత కేటగిరీ | | | |
| 13 | ధైర్య & సాహజ రంగానికి సంబంధించి ఒక పురుష ఒక - స్త్రీ కొరకు | ఏ వరిష్ట పౌరులు తమ శక్తి సామర్థ్యాలను ధైర్య, సాహస రంగాల్లో ప్రతిభను కనపరుస్తారో ప్రమాదాలను సైతం అధిగమించి ప్రదర్శించిన సాహస కృత్యాలకు గాను | (ఎ) సైటేషన్<br>(బి) మొమెంటో<br>(సి) రెండు లక్షల ఏభై వేల నగదు బహుమతి |

2. అన్ని కేటగిరీలల్లోనూ ప్రతిపాదనలు స్వీకరించటానికి, నోటిఫికేషన్ ప్రకారం **16.09.2019** మరింత సమాచారము కొరకు డిపార్టుమెంట్ వెబ్‌సైట్: www.socialjustice.nic.in ను దర్శించి పొందగలరు.

(ఎస్.ఎస్. కుమార్)
భారత ప్రభుత్వంకు డిప్యూటీ సెక్రటరీ
టెలీ: 011-23388837

davp 38101/11/0020/1920


# అవార్డు గ్రహీతకు అభినందన



ఆంధ్రవిశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం హిందీ విభాగం ఆచార్యులు సయ్యద్ మెహరూన్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యా అవార్డును స్వీకరంచిన సందర్భంగా ఆచార్య మెహరూన్‌ను తన కార్యాలయంలో అభినందించారు. వర్సిటీ ఆచార్యులు అవార్డులు సాధించడం వర్సిటీకి గర్వకారణమన్నారు.

# ప్రత్యూషా ఇచ్చిన లీగల్ నోటీస్‌ను తిరస్కరించాలి

**అత్యాధునిక నూతన గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టాలి**

**మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు పౌరగ్రంథాలయాల సేవా సమితి విజ్ఞప్తి**



విశాఖపట్నం: మహరాణిపేటలోని ఎకరం విస్తీర్ణం గల గ్రంథాలయ స్థలం గత 9 సంIIలుగా ప్రత్యూషా కంపెనీ అక్రమ ఆధీనంలో ఉంది. ఇన్ని యేళ్లుగా పౌర గ్రంథాలయాల సేవా సమితి మరియు అనేక ప్రజాసంఘాలు నిర్వహించిన ఉద్యమాల ఫలితంగా ప్రత్యూషా కంపెనీతో చేసుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం మే 2014లో గవర్నర్ పాలనా సమయంలో రద్దుచేసింది. ఇప్పుడు మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతోనూ, జిల్లా అధికారులు తీసుకున్న చర్యల ఫలితంగానూ ఇటీవలనే ఆ స్థలం గ్రంథాలయం సంస్థకు అప్పగించబడింది. ప్రత్యూషా కంపెనీ గ్రంథాలయం స్థలం అభివృద్ధి చేయడానికి గతంలో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయలేదు. అందువలన గ్రంథాలయ సంస్థకు సుమారు రూ. 3 కోట్లకు పైగా ప్రత్యూషాకంపెనీ పెనాల్టీలు చెల్లించవలసివుంది. కాని ప్రత్యూషాకంపెనీ తిరిగి ప్రభుత్వమే తనకు రూ. 4 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండు చేస్తోంది. వాస్తవాలను వక్రీకరించి విడ్డూరమైన వాదనలు చేస్తూ ప్రభుత్వానికి "లీగల్ నోటీసు" కూడా జారి చేసింది.

ప్రత్యూషాకంపెనీ చేస్తున్న వాదనలలో ఎటువంటి పస లేదని, ఆ లీగల్ నోటీసును ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరించాలనీ పౌరగ్రంథాలయాల సేవా సమితి "నోట్" తయారు చేసింది. ఆ నోట్ కాపీని సమితి నాయకులు మంత్రి ముత్తంశెట్టికి సమర్పించారు. ప్రత్యూషా కూల్చివేసిన గ్రంథాలయ భవనం స్థానంలో అత్యంత అధునాతన సౌకర్యాలతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టవసిందిగా సమితి నాయకులు మంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసారు.

పై అంశాలపై తగిన చర్యలు చేపడతామని సమితి ప్రతినిధి వర్గానికి మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధుల వర్గంలో సమితి అధ్యక్షుడు బి.ఎల్. నారాయణ, కార్యదర్శి కె. త్రిమూర్తులు, కోశాధికారి పి. మళ్లేశ్వరరావు, ఆర్.ఎన్. మాధవి వున్నారు.

# పేద విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు పంపిణీ



భీమునిపట్నం: భీమునిపట్నం: స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు వంద మందికి ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేసారు. భీమిలి డివిజన్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిడుతూరి శ్రీనివా సరావు ఆర్థిక సహాయంతో భీమిలి టిడిపి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు విద్యార్థినులకు బస్ పాస్ ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ. గిడుతూరి శ్రీనివాసరావు చాలా ఉదార స్వభావుడని ఎప్పుడూ చిరునవ్వు తో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ తనకు తోచిన రీతిలో ఎదుటివ్యక్తికి తన అవసరాన్ని బట్టి సహకారం అందించడంలో ముందుంటాడని నూకరాజు కితాబిచ్చారు. ఎవరు ఏ సహకారం కోసం తన దగ్గరకు వచ్చిన లేదనకుండా సాయం చేసే మనస్తత్వం గలవాడని తెలిపారు . ఈ విధంగా పేదలకు సహకారం అందిస్తుంటారని గంటా నూకరాజు చెప్పారు . విద్యాదానం చాలా గొప్పదని అటువంటి విద్యను బాగా చదువుతున్న విద్యార్థులు పేదరికంతో మధ్యలో బడి మానేస్తుంటారని, కానీ ఇలాంటి పిల్లలను ఆదుకుని వారికి అవసరమైన సహకారం అందించుటకు దాతలు ముందుకు రావాలని గంటా నూకరాజు వినయపూర్వకంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. డిపో మేనేజర్ గంగాధర్ రావు, ఆర్.టి.సి. సూపర్ వైజర్ లచ్చుబుగత మురళి, పాఠశాల కో.ఆర్డినేటర్ సిస్టర్. తెరేస్ మరియు సిబ్బంది, టిడిపి నాయకులు మారోజు సంజీవకుమార్, జలగడుగుల మురళి, దాసరి వెంకటేష్, అప్పికొండ సూరిబాబు తో పాటు సత్తరపు బాబూరావు తదితరులు పాల్గొన్నారు .

# డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్ర విశ్వ విద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సందేహాలకు ఏయూ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు సమాధనమిచ్చారు. మెత్తం 30మంది ఫోన్ ద్వారా తమ సందేహాలను, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, డిగ్రీ స్పెషల్ డ్రైవ్ పరీక్షలు తదితర అంశాలపై విద్యార్థులు సమాచారం కోరడం జరిగింది. కార్యక్రమంలో డీన్‌లు జగన్నాథ రావు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య నాయుడు, దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరిప్రకాష్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య నాయుడు, సిడిసి డీన్ ఆచార్య సి.హెచ్ పాండు రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనా రసింహ స్వామివారిని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు శుక్రవారం నాడు దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి అలయ ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు ఇతర అధికారులు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా . అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు.

తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.

అనంతరం సింహగిరి పై గల త్రిపురాంతక స్వామి ఆలయంలో శివున్ని దర్శించుకొని గత ఐదు రోజులుగా జరుగుతున్న వరుణ యాగంలో పాల్గొని హోమగుండం వద్ద పూజలు నిర్వహించారు.

వీరి వెంట 72 వ వార్డు వైసీపీ నాయకులు ఆంజనేయరాజు కొలుసు ఈశ్వరరావు గంట్ల కిరణ్ బాబు కర్రి సత్తిబాబు దాసరి కనకరాజు వర్మ నందకిషోర్ మంథా కాళిబాబు ఇతర వైసీపీ నాయకులు అయన వెంట పాల్గొన్నారు.

# పోర్టుల రక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యం కావాలి

**సిఐటియూ ఆలిండియా జనరల్ సెక్రటరీ తపన్‌సేన్ ఉద్ఘాటన**

**విశాఖలో వాటర్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రెండు రోజుల సభలు ప్రారంభం**

విశాఖపట్నం: కేంద్రంలో అత్యధిక స్థానాలను సంపాదించుకున్న బిజెపి ప్రభుత్వం దేశంలోని మేజర్ పోర్టులను ప్రైవేటీకరించేందుకు గానూ మేజర్ పోర్టు ట్రస్ట్ అథారిటీ (ఎంపిటిఎ బిల్లు-2016)ను వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో పాస్ చేసే దిశగా అడుగులు వేస్తోందని, దీన్ని కార్మికవర్గం ఐక్యమై అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియూ ఆలిండియా జనరల్ సెక్రటరీ తపన్‌సేన్ పిలుపునిచ్చారు. విశాఖ నగరంలోని ఏయూ ప్లాటినం జూబ్లీ గెస్ట్‌హౌస్‌లో 5, 6 తేదీల్లో జరుపతలపెట్టిన వాటర్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూటిడబ్ల్యూఎఫ్ఐ) ఆలిండియా వర్కింగ్ కమిటీ ప్రారంభమైంది. సంఘం జాతీయ అధ్యక్షులు సిడి నందకుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి దేశంలోని 16 మేజర్ పోర్టులకు చెందిన వాటర్ ట్రాన్స్‌పోర్టు ఫెడరేసన్ ప్రతినిధులు హాజరయ్యారు. తొలి రోజు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ కీలకోపన్యాసం చేశారు. కేంద్రంలోని ప్రభుత్వ అనుసరించే విధానం వెనుక గల రాజకీయాల (పాలసీ వెనుక పాలిటిక్స్)ను కార్మికవర్గం తమ శత్రువెవరో గుర్తించి ఐక్యంగా వానిపై పోరాడాలన్నారు. . పోర్టుల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు మోడీ పాలనలో జరుగుతోన్న కుట్రలపై కార్మికవర్గం పోరాడకపోతే దేశంలో ఒక్క పోర్టూ ప్రభుత్వ రంగంలో ఉండదని ఆందోళన చెందారు.

దేశంలోని మేజర్ పోర్టులు సరుకు రవాణాలో అత్యంత అభివృద్ధిని సాధిస్తూ దూసుకుపోతున్నాయని, వీటినెలాగైనా కార్పొరేట్లకు కట్టబెట్టాలనుకునే కేంద్ర బిజెపి విధానాలపై కార్మికవర్గంను సిఐటియూ కదిలించి పోరాడాలని పిలుపునిచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన ప్రతినిధులు తమ ప్రాంతాల్లో పోర్టుల పరిస్థితిపై చర్చలు జరిపారు. సమావేశ వేదికపై సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్‌నరసింగరావు, సిఐటియూ నాయకులు వి పద్మనాభరాజు ఉన్నారు. సమావేశంలో గంగవరం పోర్టు నాయకులు జగన్, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన నాయకులు కుమారమంగళం, స్వతంత్రకుమార్ తదితరులు ఉన్నారు.

# 2.డి ఎలక్ట్రో ఫోరేసిస్‌పై గీతం లో వర్క్‌షాప్



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రి విభాగం జిఇ హెల్త్‌కేర్ ఇండియా సంస్థ సంయుక్తంగా 2.డి ఎలక్ట్రో ఫోరేసిస్ పై నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. గీతంతో పాటు గాయిత్రి విద్యాపరిషత్, ఆదిత్య డిగ్రి కళాశాల, సెయింట్ జోసఫ్ డిగ్రి కళాశాలకు చెందిన అద్యాపకులు పెద్దఎత్తున ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. జిఇ హెల్తకేర్ ఇండియా ప్రాంతీయ బయోప్రోసెస్ మేనేజర్ డాక్టర్ కె.శ్రీనివాసుబాబు, రీజనల్ మేనేజర్ ఎ.వేణుమాధవ్, సీనియర్ అప్లికేషన్ స్పెసలిస్ట్ డాక్టర్ ఎస్.చిన్నారెడ్డి రిసోర్సు పర్సన్‌లు గా హజరయ్యారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వి.రాజగోపాల్, బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ సి.హెచ్.సురేఖ, వర్క్‌షాప్ నిర్వహక కార్యదర్శి డాక్టర్ కె.విజయ రేచల్ పాల్గొన్నారు.

# నేడు నర్స్ అసోసియేషన్ సమావేశం

నర్సీపట్నం : ఈ నెల 7న బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీస్ నర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని విశాఖజిల్లా అధ్యక్షులు లాలం వెంకట రమణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ సమావేశంకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్, ఎమ్మెల్సీ పివిఎస్.మాధవ్, డాక్టర్ శంకర్‌దలాయ్ తదితులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని గ్రామీణ వైద్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

# నాయకులు అంకంరెడ్డి జమీలు

*క్షవర వృత్తిదారులను ఎండోమెంట్ దేవాలయాల్లో నియమించాలి*



నాతవరం : ప్రభుత్వం క్షవర వృత్తి దారులను ఎండోమెంట్ దేవాలయాలలో నియమించి వారిని ఆదుకోవాలని మండల క్షవర వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు పొన్నాడ శ్రీను కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో వర్తక సంఘం కళ్యాణ మండపంలో మండలంలో ఉన్న నాయి బ్రాహ్మణ ఐక్య సదస్సును నిర్వహించారు. ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు బిసి కార్పొరేషన్, ఫెడరేషన్ కార్పొరేషన్‌లతో సంబంధం లేకుండా ప్రభుత్వం పెట్టుబడి నిమిత్తం సంవత్సరానికి 10వేలు నేరుగా అందించాలని కోరారు. పతీ గ్రామంలో క్షవర వృత్తిదారులను పెట్టుకొనేందుకు ప్రభుత్వ స్థలాల్లో అనుమతి ఇవ్వాలన్నారు. క్షవర వృత్తిదారులకు 50 సంవత్సరాలకే పింఛన్ మంజూరు చేయాలన్నారు. అలాగే మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకునేందుకు 5 సెంట్లు స్థలంతో పాటు నిర్మాణానికి నిధులు ప్రభుత్వమే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తహసీల్దార్ శ్రీనివాస్, వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి.సత్యనారాయణ, ఎంపిడిఓ యాదగిరీశ్వరరావు, తాండవ చైర్మన్ పారుపల్లి కొండబాబు మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన సుమారు 300మంది నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

విజయభాను
సంపాదకీయం

## దృఢతరంగా భారత్-రష్యామైత్రి

ప్రధాని మోదీ వ్లాదివాస్తోక్ పర్యటనతో భారత రష్యా అనుబంధం మరింత దృఢతరమైంది. రష్యా ప్రభుత్వం తమ దేశంలోని తూర్పు ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలంటూ తలుపులు తెరిచిన నేపథ్యంలో ప్రధాని మోదీ తూర్పు ఆర్థిక వేదిక సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తూర్పు ప్రాంత అభివృద్ధి కోసం వంద కోట్ల డాలర్ల రుణ సదుపాయం ప్రకటించారు. ఇదే సందర్భంలో భారత రష్యా ఇరువయవ శిఖరాగ్ర సదస్సు కూడా జరిగింది. ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్ చర్చల ఫలితంగా రెండు దేశాల మధ్య వివిధ రంగాలలో ఇరువై అయిదు ఒప్పందాలు కుదిరాయి. వీటి మూలంగా చమురు-సహజవాయువు, అణు ఇంధనం, రక్షణ, వైమానిక-నౌకా మార్గాలు, అంతరిక్షం, మౌలిక సదుపాయాలు, సాంకేతికత మొదలైనరంగాలలో రెండు దేశాల సంబంధాలు మరింత బలపడుతున్నాయి. వ్లాదివాస్తోక్ నుంచి చెన్నైకి నౌకా మార్గం నెలకొల్పాలని రెండు దేశాలు నిర్ణయించడం వల్ల సూయెజ్ కాలువ మీదుగా వెళ్ళే దూరభారం తగ్గుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ప్రగతిశీల భావనతో రష్యా భారత్‌కు మద్దతుగానే ఉన్నది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలోనైతే అణుశక్తి మొదలుకొని అంతరిక్షం వరకు అన్ని రంగాలలో చేయూత అందించింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలోనూ అండగా నిలిచింది. ఇప్పటికీ గగన్‌యాన్ వంటి భారత అంతరిక్ష కార్యక్రమాలకు రష్యా తోడ్పాటు అందిస్తున్నది. రక్షణరంగ సహకారంలో రష్యాకు మరే దేశం సాటిరాదు. ఈ నేపథ్యంలోనే కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ వాదనను తిప్పికొట్టడానికి ప్రధాని మోదీ ఈ పర్యటనను ఉపయోగించుకున్నారు. రష్యా తూర్పు ప్రాంతంలో పుష్కలమైన ప్రకృతి వనరులున్నాయి. విశాలమైన రష్యాలో యూరప్ ఖండ భూభాగం బాగా అభివృద్ధి చెందింది. తూర్పున గల ఆసియా ప్రాంత పురోగతికి రష్యా ఇప్పుడే చర్యలు తీసుకుంటున్నది. ఈ తూర్పు ప్రాంతంలో వ్లాదివాస్తోక్ కీలకమైన రేవు నగరం. చైనా భూభాగానికి, జపాన్ సముద్రానికి మధ్యన అఖాతం ఒడ్డున ఉండే ఈ రేవు రష్యా దేశ పసిఫిక్ నావికా బలగాలకు నిలయం. 1971లో బంగ్లాదేశ్ విముక్తి సందర్భంగా పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం గుర్తుకువచ్చినప్పుడు భారతీయులకు వ్లాదివాస్తోక్ నగరం కూడా మనసులో మెదులుతుంది. ఇప్పుడిప్పుడే తలుపులు తెరిచినందున వ్యాపార అవకాశాలు కూడా భారీగా ఉన్నాయి. వైద్యులు, ఉపాధ్యాయులతో పాటు సాఫ్ట్‌వేర్ తదితర రంగాలలో నిపుణుల అవసరాన్ని భారత్ తీర్చవచ్చు. వ్యవసాయరంగంలోనూ పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. భారత్ ఇప్పటికే లుక్ ఈస్ట్ పాలసీని అమలు చేస్తున్నది. మాజీ సోవియెట్ రిపబ్లిక్ దేశాలతో భారత్‌కు సాన్నిహిత్యం ఉన్నందున రష్యా, ఆర్మీనియా, బెలారస్, కజఖ్‌స్థాన్, కిర్గిజ్ రిపబ్లిక్ దేశాలతో కూడిన యూరేషియా ఎకనమిక్ యూనియన్‌తో కూడా సంబంధాలు దృఢపడుతున్నా యి. ఇప్పుడు వ్లాదివాస్తోక్‌లో జరిగిన తూర్పు ఆర్థిక వేదిక (ఈస్టర్న్ ఎకనమిక్ ఫోరం)కు మోదీ హాజరుకావడం ఈ విధానాలకు మరింత కొనసాగింపుగా భావించవచ్చు. రష్యాతో రాష్ట్రాల స్థాయిలో వ్యాపార సంబంధాలు నెలకొల్పాలని మోదీ భావిస్తున్నారు. అందుకే ఈ పర్యటనలో తమతోపాటు యూపీ, గుజరాత్ తదితర ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులను, దాదాపు నూట నలభై వ్యాపార సంస్థల ప్రతినిధులను తీసుకుపోయారు. ప్రధాని మోదీ ఈ పర్యటనలో మంగోలియా అధ్యక్షుడు ఖాల్తమాగిన్ బట్టూల్గాతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. జపాన్ ప్రధాని షింజోతోనూ ఆర్థిక, రక్షణ సంబంధాలపై చర్చించారు. మలేషియా ప్రధాని మహతీర్ బిన్ మహమద్‌తో ఉగ్రవాదాన్ని కట్టడి చేసే విషయం మాట్లాడారు. విశాలమైన రష్యాలో యూరప్ ఖండ భూభాగం బాగా అభివృద్ధి చెందింది. తూర్పున గల ఆసి యా ప్రాంత పురోగతికి రష్యా ఇప్పుడే చర్యలు తీసుకుంటున్నది. ఈ తూర్పు ప్రాంతంలో వ్లాదివాస్తోక్ కీలకమైన రేవు నగరం. చైనా భూభాగానికి, జపాన్ సముద్రానికి మధ్యన అఖాతం ఒడ్డున ఉండే ఈ రేవు రష్యా దేశ పసిఫిక్ నావికా బలగాలకు నిలయం. 1971లో బంగ్లాదేశ్ విముక్తి సందర్భంగా పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం గుర్తుకువచ్చినప్పుడు భారతీయులకు వ్లాదివాస్తోక్ నగరం కూడా మనసులో మెదులుతుంది. భారత సైన్యాలు ఢాకాను వశపరుచుకోబోతున్న దశలో-భారత్‌ను బెదిరించడానికి అమెరికా సప్తమ నౌకాదళం బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. దీంతో భారత్‌కు మద్దతుగా వ్లాదివాస్తోక్‌లోని సోవియెట్ నావికాదళం బయలుదేరింది. సోవియెట్ యూనియన్ రంగంలో దిగడంతో అమెరికా వెనుకకు తగ్గింది. ఇప్పటికీ చైనా, జపాన్, కొరియా ద్వీపకల్పం సమీపంలో ఉన్న వ్లాదివాస్తోక్ నగరం పసిఫిక్ మహా సముద్ర ప్రాంతంలో వాణిజ్యపరంగా, భౌగోళిక-రాజకీయ పరంగా పట్టు సాధించడానికి కీలకమైనది. చైనా బలమైన సైనిక- వాణిజ్య దేశంగా అవతరించిన నేపథ్యంలో ఇండో పసిఫిక్ ప్రాంత ప్రాముఖ్యం పెరిగింది.

## ఆర్.పి.లకు చీరలు పంపిణీ చేసిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పరిపాలన100 రోజులు పూర్తి అయిన సందర్భంగా 32 వార్డు మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీను ఆధ్వర్యంలో 31, 32, 33, వార్డు ఆర్.పీ.లకు సీతమ్మదార లో గల వైకాపా ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కె.వి.బాబా, దుప్పలపూడి శ్రీనివాస్, పైడి రమణ, చల్లా ఈశ్వరావు, కె.పి.రత్నాకర్, పైడి శ్రీను, పైడి ప్రతాప్, గంగా మహేష్, విశ్వనాదరాజు, హరి పట్నాయక్, సబ్బవరపు శ్రీను, కుమార్, స్వామి, అలివేని, ఆర్.పి.లు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్.. వాసుపల్లి క్యాంటీన్..



విశాఖపట్నం : 21వార్డు మహారాణిపేట, సాలిపేట ఏరియా లో కింగ్ జార్జ్ హాస్పిటల్ పక్కన ఉన్న అన్న క్యాంటీన్ నందు రూ.5/- లకే సుమారుగా 430 మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేయటం జరిగింది.

ఇది 22వ రోజు కూడా కొనసాగించడం జరిగింది.

నూతన ప్రభుత్వం ఆదేశాలు ప్రకారం ఆగస్టు నెల ఒకటవ తేది నుండి అన్న క్యాంటీన్ లో భోజనాలు నిలిపివేశారు. తక్షణమే అన్న క్యాంటీన్లు తెరిచి పేదవారి కడుపుకోత తీర్చాలని ప్రభుత్వాన్ని కోరడమైనది.

మరల అన్న క్యాంటీన్ తెరిచేంత వరకు తన సొంత నిధులతో ప్రతీ పేదవాని ఆకలి తీర్చేందుకు రూ.5/- లకే మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేస్తానని మరియు రోజు రోజుకి తినేవారి సంఖ్య పెరిగిన కొద్దీ వారిని చూసి ఎంతో సంతోషంగా ఉందని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు పేదల పాలిట పెన్నిధి వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేసారు.

## జనరంజకంగా జగన్ 100 రోజుల పాలన

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త -కె కె రాజు



విశాఖ సిటీ : ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై స్ జగన్ మోహన్ రెడ్డి 100 రోజుల పరిపాలన దిగ్విజయంగా సాగిందని సంక్షేమ పథకాలు అమలు పరచడంలో మన ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఒక ప్రకటనలో తెలిపారు అదేవిధంగా గ్రామ వాలింటీర్ల ప్రక్రియలో ఎటువంటి అవినీతి జరగకుండా పార్టీలకు అతీతంగా నిర్వహించారనీ అన్నారు అలాగే గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగ నియామకాల పరీక్షలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎటువంటి అవకతవకలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు మధ్య రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని అన్నారు. ఈ ఉద్యోగం నియామకాల కోసం ఎవరైనా దళారులు డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పిస్తానని మాయమాటలు చెబితే అటువంటి వారిని నమ్మవద్దని కె కె రాజు అన్నారు . ఉత్తర నియోజకవర్గంలో ఎవరైనా ఉద్యోగాల కోసం డబ్బులు అడిగితే తక్షణమే ఉత్తర నియోజవర్గ కార్యాలయానికి తెలియపరచ వలసిందిగా కోరారు.

## విద్యుత్ వాడకంలో స్టార్ రేటింగ్‌పై సదస్సు

### మణి భూషణ్‌కు ప్రశంసలు



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ అదినేత ఆర్ మణి భూషణ్ కుమార్ స్టార్ రేటింగ్ ఉన్న వస్తువులు వాడటం వల్ల విద్యుత్ వినియోగం తక్కువ అవుతుందని ... బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఈ విషయాల గురించి చర్చించారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ వారు నిర్వహించిన రిటైల్ ట్రైనింగ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో మరియు వ్యాపారస్తులకు రేటింగ్ అండ్ లేబులింగ్ పై పూర్తి అవగాహన కల్పించారు. మనం వాడుతున్న వస్తువుల తాలుక రేటింగ్ మరియు స్టార్ మార్క్ లేబిల్ యొక్క సమాచారాన్ని మొబైల్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సదస్సులో ఏపీఈపీడీసీఎల్ వారి సేవలను వారి భవిష్యత్ కార్యాచరణ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియపరిచారు. త్వరలో రాబోయే స్మార్ట్ మీటర్ల గురించి తెలియజేశారు. ప్రీపెయిడ్ విద్యుత్ వినియోగము మరియు ఆటోమేటిక్ బిల్లింగ్ సిస్టం ఈ స్మార్ట్ మీటర్ ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు రిటైల్ వ్యాపారస్తులు స్వచ్ఛంద సేవకులు బి ఈ ఈ సభ్యులు హాజరయ్యారు, ఈ ఒక్క రోజు అవగాహన సదస్సులో పాల్గొన్న వారందరూ విద్యుత్‌ను ఆదా చేస్తే విద్యుత్తును ఉత్పత్తి చేసినట్టే అని వాగ్దానం చేశారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ సంస్థవారు చేస్తున్న ఈ కార్యక్రమాల్ని సామాజిక మాధ్యమాల్లో మరింత ప్రచారం కల్పించాలని అందర్నీ కోరారు. ఈ సదస్సులో పాల్గొన్న మణి భూషణ్ గారికి ప్రశంస పత్రం ఇచ్చి వారి సేవలు మరింత విస్తృత పరచి, సామాజిక చైతన్యం తెచ్చే విధంగా టీవీ టూరిజం ద్వారా విద్యుత్ వినియోగంపై ప్రచారం కల్పించాలని కోరారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ సభ్యులైన శ్వేతా చౌదరి, కమరన్ షేక్, ఆశు గుప్తా, మధు, పవన్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి



విశాఖ సిటీః దక్షిణ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. నిర్మాణలో ఉన్న పనులుః శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం ఘాట్ రోడ్, మునిసిపల్ స్టేడియం అభివృద్ధి పనులు, మునిసిపల్ స్టేడియం ప్రహరీ గోడ చుట్టూ హాకర్స్ జోన్ షాపింగ్ కాంప్లెక్స్, దిడ్డి జగన్నాధ కల్యాణ మండపం, కమ్యూనిటీ హాల్స్ రంగిరీజు వీధి, గొల్లలపాలెం, చిలకపేట, వేలంపేట, స్మశానవాటికలు ముస్లిం, క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులు, జీవీఎంసీ పనుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం కొరకు, షాపింగ్ కాంప్లెక్స్ టర్నర్ చౌల్ట్రీ, సిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ గ్రాంట్‌లో సీసీ రోడ్స్, సీసీ డ్రైన్స్ పనులు, స్మార్ట్ సిటీ వింగ్‌లో హెరిటేజ్ బిల్డింగ్స్ రెనోవషన్ పనులు - పాత మునిసిపల్ ఆఫీస్, వైజాగ్ పటం, ఎం.వి.డి. హై స్కూల్ పనులను త్వరిత గతిన పూర్తి చేసి దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి సహకారాన్ని అందించాలని మర్యాపూర్వకంగా కలిసి వినతిపత్రాలను సమర్పించారు.

## ట్రిపుల్ ఐటీలను మరింత అభివృద్ధి చేస్తాం

### యావత్ దేశం మీవైపు చూసేలా చేస్తా
### గత ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది
### ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో సీఎం జగన్



శ్రీకాకుళం: రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీలను మరింత అభివృద్ధి పరిచి.. యావత్ దేశం ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా మార్పులు తీసుకువస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. వందరోజుల పాలనను పురస్కరించుకుని వైఎస్ జగన్ శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఎస్‌ఎమ్‌పురం ట్రిపుల్ ఐటీ కళాశాలలో తరగతి గదులను, హాస్టల్ బ్లాకులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ట్రిపుల్ ఐటీలు ఉద్యోగాల కల్పనకు కేంద్రంగా ఉండేవని, గత ప్రభుత్వాలు ట్రిపుల్ ఐటీలను పూర్తిగా నిర్వీర్యం చేశాయని విమర్శించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో విద్యావ్యవస్థ తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొందని, విద్యాశాఖకు రావాల్సిన రూ.185 కోట్లను టీడీపీ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని సీఎం మండిపడ్డారు. ట్రిపుల్ ఐటీలను అభివృద్ధి చేసే చిత్తశుద్ధి తమ ప్రభుత్వానికి ఉందని, దానిని మీకు స్పష్టం చేసేందుకే మీ ముందుకు వచ్చానని వైఎస్ జగన్ అన్నారు. ఇక్కడ పరిస్థితి, సమస్యల గురించి కళాశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నానని, వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తానని సీఎం హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంత పిల్లల్ని ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో దివంగత వైఎస్సార్ గతంలో ఈ ప్రాంగణాన్ని నిర్మించారని సీఎం గుర్తుచేశారు. వేల మంది చదవాల్సిన ట్రిపుల్ ఐటీలో కేవలం 1500 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని, నూజివీడు ప్రాంగణంలో కూడా ఇదే పరిస్థితి ఉందని అసహనం వ్యక్తం చేశారు.

**ఐటీ ఉద్యోగాల కల్పనకు ఏపీ ప్రభుత్వం చర్యలు**

98శాతం ఐటీ ఉద్యోగాలు హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్నాయి. రాష్ట్ర విభజనతో కేవలం రెండు శాతం మాత్రమే ఐటీ ఉద్యోగాలు ఏపీలో ఉన్నాయి. ఈ పరిస్థితితుల్లో మనం ఐటీని మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. విశాఖపట్నం కేంద్రంగా ఐటీని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాని కొరకు ఇప్పటికే చర్యలను మొదలుపెట్టాం. ట్రిపుల్ ఐటీల నుంచే ఐటీ మేధావులను తీర్చిదిద్దాలి. అందుకే వాటిని మరింత అభివృద్ధి చేస్తాం. దేశమంతా ట్రిపుల్ ఐటీ విద్యార్థుల వైపు చూసే విధంగా తీర్చిదిద్దుతాం.

**వైఎస్సార్ స్కిల్ డెవల్‌ప్‌మెంట్ సెంటర్స్ అభివృద్ధికి కృషి**

75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ఇప్పటికే చట్టం చేశాం. ఏ పరిశ్రమ వచ్చినా మొదట ఉద్యోగాలు మనకే ఉంటాయి. ప్రతి లోక్‌సభ స్థానాన్ని ఓ యూనిట్‌గా గుర్తించి వాటిల్లో స్కిల్ డెవలెప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం. అక్కడి విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారికి ట్రైనింగ్ ఇస్తాం. పరిశ్రమల యాజమాన్యాలే వారికి కావాల్సిన ఉద్యోగులను ఎంపిక చేసుకుంటాయి. ఆ విధంగా వారే ట్రైనింగ్ ఇస్తారు. స్కిల్ డెవలెప్‌మెంట్ సెంటర్లను ఇంక్యుబేషన్ సెంటర్‌గా కూడా మారుస్తాం. ఇక్కడి నుంచి రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా ఐటీ సేవలను అందించే విధంగా ఆ సెంటర్లను తయారుచేస్తాం.

**ఉద్యోగాల కల్పనకు ఏపీ ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు**

గత ప్రభుత్వం చర్యల కారణంగా నిరుద్యోగం తీవ్ర స్థాయిలో పెరిగింది. పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాల నియామకానికి చర్యలు తీసుకున్నాం. గ్రామ వాలెంటీర్ల కింద రెండు లక్షలకు పైగా ఉద్యోగాలను ఇప్పటికే నియమించాం. రానున్న రోజుల్లో మరికొన్ని ఉద్యోగాలు రాబోతున్నాయి. మన పిల్లల మీద పూర్తిస్థాయి నమ్మకంతోనే 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే కల్పించే విధంగా అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చాం. దేశ చరిత్రలోనే ఈ విధంగా చట్టం తీసుకురావడం తొలిసారి. ఇతర రాష్ట్రాల ఉద్యోగులతో మన విద్యార్థులు పోటీ పడాలి. ట్రిపుల్ ఐటీల ద్వారా అనేక ఉద్యోగాలను సృష్టించబోతున్నాం. ప్రతి జనవరిలో ఉద్యోగాల క్యాలెండర్‌ను విడుదల చేస్తాం. ఏడాదిలో ఏర్పడిన ఖాళీలను అదే ఏడాదిలో పూర్తి చేస్తాం.


**పాదయాత్ర నుంచి వచ్చిన ఆలోచనలే ఈ ప్రజాపథకాలు**

గడిచిన ఐదేళ్లల్లో రాష్ట్రమంతా తిరిగాను. పేదరికాన్ని అతిదగ్గర నుంచి చూశాను. పాదయాత్ర చేసే రోజుల్లో అనేక సమస్యలు నా దృష్టికి వచ్చాయి. వాటిని చూసి చలించిపోయాను. పాదయాత్ర నుంచి వచ్చిన ఆలోచనలే ఈ ప్రజాపథకాలు. డబ్బులు లేవని ఏ పిల్లవాడు కూడా చదువు మానకూడదు. రాష్ట్రంలో నిరక్ష్యరాస్యులు 33శాతం ఉన్నారు. దానిని సున్నా శాతానికి తీసుకు రావాలనేదే నా లక్ష్యం. నా స్ఫూర్తి అంతా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డినే. ఆయన బాటలోనే నడుస్తా అంటూ సమాధానమిచ్చారు.



దొండపర్తి కుమ్మరవీధి దారిలో గాలి వానకి రోడ్డుకు అడ్డంగా కుప్పకూలిన భారీ వృక్షం

## అత్యాచారాలను నిరోధించాలి



**అత్యాచారాలను నిరోధించాలి**

పెందుర్తి : ఏడేళ్ళ బాలికపై 16 ఏళ్ల మైనర్ బాలుడు తన ఇంటికి తీసుకుని వెళ్ళి అత్యాచారానికి పాల్పడుతున్న సంఘటన విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం, పల్లె నారాయ ణపురం గ్రామంలో జరిగింది ఈ గ్రామంలో ఓ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తికి 7ఏళ్ల కుమార్తె ఉంది. ఈ బాలిక స్థానిక ప్రైవేట్ స్కూల్లో ఒకటవ తరగతి చదువుతుంది.

ఈ బాలిక తన ఇంటి దగ్గర లోనే ఉన్నా ట్యూషన్ సెంటర్ కు సాయంత్రం వేళ వెళుతుంది ఈ విషయాన్ని పసిగట్టిన బాలిక ఇంటి పక్కన ఉంటున్న 16 ఏళ్ల యువకుడు తన ఇంటికి తీసుకుని వెళ్లి బాలికను వివస్తురాలు చేసి అత్యాచారం కు పాల్పడ్డాడు. తన కుమార్తె టూషన్ సెంటర్ నుండి ఇంటికి రాకపోవడంతో బాలిక తండ్రి అనుమానంతో మైనర్ బాలుడు ఇంటికి వెళ్లి చూడగా అప్పటికే తన కుమార్తె వస్త్రాలు గా ఉండి స్పృహ కోల్పోయిన ఉంది దీనితో లబోదిబో మనగా చుట్టు పక్కన అందరికీ విషయం తెలిసి ఆ బాలుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశవ్యాప్తంగా చిన్నారులపై తరచూ అత్యాచారాలు జరుగుతున్న ప్రభుత్వాలు మాత్రం వీటిని నిరోధించడానికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు ఇందిరా ఈ ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నముసిడివాడ లో ఉన్న అంబేద్కర్ నగర్ కాలనీలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చిన్నారులపై తరచూ అత్యాచారాలు జరుగుతున్న జరుగుతున్న వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కాలనీలో మహిళలందరూ ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

DISTANCE EDUCATION
డిగ్రీ రెగ్యులర్‌లో లేదా డిస్టెన్స్‌లో చదివి Discontinued / Fail అయిన సబ్జెక్టులను AU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్స్ ఆఖరు తేది. 10-9-19.
పరీక్ష తేది : ఏప్రిల్/మే, 2020
7842353237, 9014548285

ASTROLOGY
శ్రీ శ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

FINANCE
స్టేట్/సెంట్రల్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు మాత్రమే. రూ. 30వేల నుండి 3 లక్షల వరకు విశాఖ నుండి విజయవాడ వరకు మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్ (with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

# రోడ్లు బాగు చేయండి ...మహాప్రభో

- దేవరాపల్లి -ఆనందపురం రోడ్డులో సిపిఎం అందోళన
- మద్దతు పలికిన ప్రజలు, విద్యార్థులు
- సీఎం దృష్టికి ప్రజా సమస్య



దేవరాపల్లి : అధ్వన్నంగా ఉన్న దేవరాపల్లి -ఆనందపురం రోడ్డుకు తక్షణమే మరమ్మతులు జరిపి, మెరుగైన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజురు చేయాలని డిమండ్ చేస్తూ సిపిఎం అధ్వర్యంలో భారీ అందోళన చేపట్టారు. కాశీపురం సమీపంలోని అల్లిపురం కళ్లాలు వద్ద శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, విద్యార్థులు మద్దతు పలికి రోడ్లు బాగు చేయండి మహప్రభో అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న మాట్లడుతూ దేవరాపల్లి - ఆనందపురం రోడ్డు దారి పొడుగునా గోతులతో దర్శనమిస్తూ తరుచు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడు కరువ య్యారన్నారు. తక్షణమే అధికార యంత్రంగం స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో చిద్రమైన రహదారులను బాగుచేయాలని డిమండ్ చేశారు. త్వరితగతిన దేవరాపల్లి - ఆనందపురం రోడ్డు మెరుగు పరచాలని కొరారు. లేని పక్షములో ప్రజల మద్దతుతో తీవ్ర అందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వెంకన్న హెచ్చరించారు. ఆదివారం ప్రజలతో సంతకాల సేకరణ కార్య క్రమం చేపట్టి ప్రజా సమస్యలు పరిష్కారంకు సీఎంను కలు స్తామని తెలిపారు. ఈ నిరసన వలన సుమారు రెండు గంటల సేపు ట్రాపిక్ జాం అయ్యింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్య దర్శి సి హెచ్.రాజు, కర్రి నాయుడు, కె.దేముడు, బి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేన్సర్కు అరుదైన స్టీరియోటాక్టిక్ రేడియో సర్జరీ

విశాఖపట్నం : కాన్సర్ మెదడుకు సోకి ప్రాణపాయ స్థితిలో వున్న రోగికి స్టార్ పినాకిల్ హెచ్ .సి.జి కాన్సర్ సెంటర్ అత్యాధునికమైన స్టీరియోటాక్టిక్ రేడియో సర్జరీ జరిపిప్రాణాలు కాపాడింది. ఈ సందర్భంగా ఆరిలోవ హెచ్ .సి.జి కాన్సర్ సెంటర్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో స్టీరియోటాక్టిక్ రేడియో సర్జరీ నిపుణుడు డాక్టర్ ప్రదీప్ మాట్లాడారు. స్టీరియోటాక్టిక్ రేడియో సర్జరి మెదడు, మెడ, ఊపిరితిత్తులు, కాలేయం, వెన్నెముక మరియు శరీరంలోని ఇతర భాగాలలో కణితులు ఇతర సమస్యలకు చికిత్సకు దోహదపడుతుందన్నారు. కణితి వద్ద మాత్రమే ఖచ్చితంగా రేడియేషన్ కిరణాలను కేంద్రీకరించి చికిత్స చేస్తామని ,ఇది సాంప్రదాయిక కోణంలో శస్త్రచికిత్స కాదని శరీరంపై కోత వుండదన్నారు. ఈ చికిత్స వల్ల కేవలం కాన్సర్ ప్రభావిత కణాలు పునరుత్పత్తి సామర్థ్యాన్ని కోల్పోయి, కణితులు తగ్గిపోతాయన్నారు. నగరంలో మొదటిసారిగా హెచ్ .సి.జి కాన్సర్ సెంటర్ లో ఈ క్లిష్టమైన ఈ చికిత్స 63 ఏళ్ళ త్రిపాఠి కి విజయవంతంగా జరిపామన్నారు.

## పినకోట పంచాయితీకి వెళ్ళే రోడ్డు మద్యలో గొయ్యి



అనంతగిరి : అనంతగిరి మండలంలో గల మారుమూల పెదకోట పినకోట గ్రామ పంచాయతీలకు వెళ్లాలంటే భయం భయంగా వుంటుందని, పంచాయతీలో ప్రజలు ఈ మార్గం ద్వారా మండల కేంద్రం అనంతగిరి వెళ్లాలన్నా సంతలకు దేవరపల్లి వెళ్లాలన్నా ఈ మార్గం మీద నుంచి వెళ్లాలంటే వాహనచోదకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఎప్పటికీ ప్రమాదం జరుగుతుందని ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ గుంతను పూడ్చి రోడ్డు బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నీలంపేట హెచ్ఎంకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు



నర్సీపట్నం : మండలంలోని నీలంపేట పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు గా పనిచేస్తున్న ఎం రవి కుమార్ కు జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయిని అవార్డు దక్కింది. గురుపూజోత్సవం రోజు అనకాపల్లిలో జరిగిన నా కార్యక్రమంలో జిల్లా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, ఎంపీ బీవీ సత్యవతి, జిల్లా కలెక్టర్ , డిఈఓ చేతుల మీదుగా దుశ్శాలువతో సత్కరించారు. ప్రశంసా పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నీలంపేట లో విద్యా ర్థులు వారి తల్లిదండ్రులు పలువురు నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు .ఈ సందర్భంగా "విజయభాను" ప్రతినిధితో మాట్లాడుతూ మరింత అంకిత భావంతో పని చేస్తానని చెప్పారు.

# భీమవరం గ్రామంలో ప్రమాదకరంగా గొయ్యి



అనంతగిరి : అనంతగిరి మండలంలో గుమ్మ కోట పంచాయతీ లో గల భీమవరం గ్రామంలో మంచినీటి పథకం పనులు అసంపూర్తిగా చేయడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు ఈ గ్రామంలో మంచినీటి పథకం మరమ్మతు లకు గురైందని తక్షణమే నిర్వహణ చేపట్టాలని స్థానికులు అధికారులకు వినతులు అందిం చారు. ఇందుకు స్పందించిన అధికారులు మంచినీటి పథకం కోసం నిధులు కేటాయిం చడం తో ఇటీవలే గుత్తేదారు మరమ్మత్తు పనులు చేపట్టారు ఈ సందర్భంగా పనులు సక్రమంగా చేయకపోవడం వలన కొన్ని చోట్ల పైప్‌లైన్‌లు లీక్ అయ్యాయని వాటిని సరి చేయాలని గుత్తేదారులు స్థాని కులు కోరారు. దీంతో లీకయిన చోట్ల గుంత తవ్వి పైపులైను బయటకు తీసి పైప్లైను బయటికి తీసి పైప్లైన్ సరి చేయకపోగా కనీసం గుంతలు కూడాపూడ్చ లేదని స్థానికులు కాదూరి రవి, సీతారాం, కైలాసరావు తెలిపారు. అసంపూర్తిగా పనులు చేయడంతో గ్రామంలో నీటి సర ఫరా సరిగా జరగడం లేదని రహదారి పక్కనే గుంత వదిలి వేయడం తో ప్రమా దాలు చోటు చేసుకునేం దుకు అవకాశం ఉందని చిన్నపిల్లలు ఆ గోతిలో పడి పోయి ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని వారు తెలిపారు. అధికారులకు తెలిపి నప్పటికీ ప్రయోజనం లేదని వారు వాపోయారు అధికారులు స్పందించి పనులు పూర్తి స్థాయిలో జరిగే విధంగా చూడాలని వారు కోరారు,

# గోదావరి నదికి భారీగా వరద



నెల్లిపాక (తూర్పు గోదావరి): మూడు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి నదికి భారీగా వరద వస్తోంది. భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం గోదావరి నీటిమట్టం 36 అడుగులకు చేరుకొంది. భద్రాచలం వద్ద నది నిండుకుండలా మారింది. నీటిమట్టం 38 అడుగులకు వరద చేరవచ్చని కేంద్ర జలసంఘం తెలిపింది.

దీంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఎటపాక మండలం నెల్లిపాక, తోటపల్లి, నందిగామ, మురుమూరు వాగుల్లోకి గోదావరి వరద పోటెత్తింది. దీంతో పరీవాహక ప్రాంత మిర్చి రైతుల్లో ఆందోళన నెలకొంది. గత నెలలో వచ్చిన వరదలకు పత్తి, వరి పంటలకు నష్టం వాటిల్లగా, ఇప్పుడు మిర్చి తోటలపై గోదావరి వరద ప్రతాపం చూపుతుందేమోనని వారు దిగులు చెందుతున్నారు. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి మరింత భారీగా వరద వస్తే.. ముంపు ముప్పు తప్పదని భావిస్తున్నారు.

***జలదిగ్బంధంలో గిరిజన గ్రామాలు***

గోదావరికి మరోసారి ఉధ ృతంగా వరద రావడంతో దేవీపట్నం మండలం తొయ్యేరు ఆర్అండ్‌బీ రహదారి చప్టా పైకి చేరింది. దీంతో మండలంలోని పలు గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. శుక్రవారం మధ్యాహ్నం వరకూ దేవీపట్నం వద్ద పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే గత నెలలో 16 రోజుల పాటు గోదావరి వరదల కారణంగా మండలం లోని 36 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. మరోసారి వరద రావడంతో నదీ పరివాహక గ్రామాల గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.

***5.04 లక్షల క్యూసెక్కుల మిగులు జలాల విడుదల***

కాటన్ బ్యారేజీ నుంచి గురువారం 5,04,510 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రం లోకి విడుదల చేశారు. గోదావరి ఉపనది ప్రాణహిత పొంగి పొర్లు తూండటంతో ఎగువ ప్రాంతాల్లో నీటిమట్టాలు క్రమేపీ పెరుగు తున్నాయి. ధవళేశ్వరం వద్ద నీటి ఉధ ృతి మరింత పెరిగే అవకాశం ఉందని హెడ్‌వర్క్స్ ఈఈ, ఫ్లడ్ కన్జర్వేటర్ ఆర్.మోహనరావు తెలిపారు.

# తాణాంలో మంచినీరు సమస్యను తీర్చండి



పరవాడ : పరవాడ మండలము తాణాం గ్రామంలోని రజకులు వీధిలో గత కొన్ని నెలలుగా నీరు లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడతున్నారు. శుక్రవారము రజకులువీదిని అనకాపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ పరిశీ లించారు. అనంతరము ఈ సమస్యను స్ధానిక ఎంపిడిఒ దృష్టికి తీసుకువెళ్ళారు. తక్షణమే రజకులు వీధిలో నీటి సమస్య పరిష్క రించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో గల చేతి బోరులు చాల వరకు వాడుకకు పనికి రానివి ఉన్నాయనీ వాటిని పూర్తిగా మూసివెయ్యాలని అలాగే పనికి వచ్చే వాటిని బాగు చేయాలని, పాడైపోయిన కుళాయి నీటీ సరఫరా పైపు లైన్లను బాగు చేయాలని, వృధాగా పోతున్న నీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కన్నూరు వెంకటరమణ కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం



చోడవరం : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఏ.పి.సమగ్ర శిక్షా అభియాన్ ప్రోజెక్టు డైరెక్టర్ ఆదేశానుసారం ఈ నెల 1 నుంచి 15 వరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహి స్తున్నారు. ఇందులో భాగంగా మండలం లోని గజపతినగరం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపాలాఛార్యులు, రీసోర్సు ఉపాధ్యాయులు కె.వి.ఎం.నాయుడు ఆధ్వ ర్యంలో శుక్రవారం స్వచ్ఛతా పక్వాడా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, చెత్త బుట్టల వినియోగం తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కలిగిం చారు.

అలాగే విందాం- నేర్చుకుందాం రేడియో కార్యక్రమంలో భాగంగా చిలుక సందేశం, నీతికథలు ప్రసార కార్య క్రమం పరిశీలన, కృత్యముల నిర్వహణ చేపట్టారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రమ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యానాంలో కుక్కల బెడద



యానాం : గత కొద్దిరోజులుగా కనకాలపేట, గోపాల్‌నగర్, యానాం పట్టణ ప్రాంతంలో చాలా వీధుల్లో కుక్కలు, పందులు మరియు పశువుల కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులకు గురి కావడమే కాకుండా ప్రమాదాల బారిన పడుతున్నారు. కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్న కారణంగా ప్రజలు ఇబ్బందులు పడటమే కాకుండా కుక్కలు కరవడం మూలంగా ప్రాణాపాయ పరిస్థితులు కూడా ప్రజలకు కలుగుతున్నాయి. గురువారం సాయంత్రం కనకాలపేట గ్రామంలో 6సం॥ల వయస్సు కలిగిన గొర్రెల కుషాల్ అనే అబ్బాయిని కుక్కలు దాడిచేసి గాయపరచడం జరిగింది. అదేవిధంగా గోపాల్‌నగర్‌కు చెందిన సుంకర కార్తీక్ అనే యువకుడిని మోటర్ వెహికల్‌పై వెళ్ళుతుండగా గుంపుగా కుక్కలు దాడి చేయడం వలన బండి ప్రమాదానికి గురై తీవ్రంగా గాయలు అయ్యాయి. ఈ విషయమై సుంకర కార్తీక్, కూనంరెడ్డి సతీష్, నిమ్మకాయల శ్రీను, తోట మల్లిఖార్జునరావు, ఆదిమూలం శ్రీను, రత్న కిషోర్‌లు మున్సిపల్ కమిషనర్‌ని కలిసి సంప్రదించగా తక్షణమే విచారించి తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



సబ్బవరం : మండల కేంద్రంలో ఉన్న స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు ఫైర్‌స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. హైస్కూల్‌లో డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ ఎస్సై దిలీప్‌కుమార్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉదాహరణకు గ్యాస్ సిలండర్ మంటలు వచ్చినప్పుడు భయం చెంద కుండా గాలి చొరకుండా గోనెతో మూసి నట్లయితే మంటలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**IA 60/2019 in OS 257/2019**

**Between :**
**Erupilli Raju ...Petitioner/Plaintiff**
**And:**
**Surapathi Durga ...Respondent/Defendant**

**NOTICE**

**To**
**Surapathi Durga**
**S/o. Surapathi Narasimha,**
**R/at D.No.23-5-18,**
**Matha Venkappa Street,**
**Near Gandhi Bomma, Police Quarters,**
**Visakhapatnam-530001**

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above case against you and the same stands posted to **12-09-2019** for your appearance, on that day at **10-30 A.M.** You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**T.Venugopal**
**Advocate**
**Visakhapatnam.**
**Cell No: 7416083736**

**IN THE HONOURABLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**OS 257/2019**

**Between :**
**Erupilli Raju ...Plaintiff**
**And:**
**Surapathi Durga ...Defendant**

**NOTICE**

**To**
**Surapathi Durga**
**S/o. Surapathi Narasimha,**
**R/at D.No.23-5-18,**
**Matha Venkappa Street,**
**Near Gandhi Bomma, Police Quarters,**
**Visakhapatnam-530001**

Please take notice that the above named plaintiff has instituted the above case against you and the same stands posted to **12-09-2019** for your appearance, on that day at **10-30 A.M.** You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**T.Venugopal**
**Advocate**
**Visakhapatnam.**
**Cell No: 7416083736**

# ఆర్టికల్ 370 రద్దుపై సెప్టెంబర్ 9వ తేదీన అవగాహనా సదస్సు



విశాఖపట్నం : బీజేపీ నగర పదాధి కారుల సమావేశం లాసన్స్ బే కాలనీ లోని శుక్రవార బీజేపీ నగర కార్యాలయంలో జరిగింది. నగర అధ్యక్షులు నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెప్టెంబర్ 9 వ తేదీన సాయంత్రం 4 గంటలకు బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించనున్న ఆర్టికల్ 370 రద్దుపై జరగనున్న అవగాహనా సదస్సు గూర్చి చర్చ జరిగింది. అలాగే సెప్టెంబర్ 11 వ తేదీ నుండి జరగనున్న బూత్ కమిటీల ఏర్పాటుపై సమీక్ష జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 11 వ తేదీ నుండి సెప్టెంబర్ 20 వ తేదీ వరకు సేవా సప్తాహం పేరుతో నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల రూప కల్పన జరిగింది. సెప్టెంబర్ 9 వ తేదీన నగర కార్యాలయంలో జరగనున్న ఆర్టికల్ 370 రద్దు అవగాహనా సదస్సుకి అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీజేపీ పార్టీ నగర శాఖ పిలుపునిచ్చింది. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖపట్నం మాజీ ఎంపీ డా.కంభంపాటి హరిబాబు క్రియాశీలక సభ్యత్వం చేయటం గూర్చి అందరికి విది విధానాలను తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర కార్యదర్శి నగర ఇన్‌ఛార్జి వెంకట మోహనరావు (దొరబాబు), రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, జోనల్ ప్రభారీ కర్రి చిట్టిబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, యువమోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు సురేంద్ర మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణరావు, ప్రకాష్‌రెడ్డి, నాయుడు, నగర ప్రధాన కార్యదర్శి కేశవకాంత్ మరియు నగర పదాధికారులలు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం

### వేములపూడి పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సుజాత





నర్సీపట్నం : వేముల పూడి పిహెచ్‌సి పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లోనూ వార్డులోని డెంగ్యూ నివారణకు ముందస్తు మెడి కల్ క్యాంపులు నిర్వహి స్తున్నా మని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుజాత విజయ భాను విలేఖరికి తెలియజేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ బలిఘట్టం లోని కోవెల వద్ద సుమారు 57 మందికి వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశామన్నారు. జ్వరంతో ఉన్న వారి రక్తపూతలను సేకరించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కె.వి.రమణ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ యన్ జ్యోతి, ఆశా వర్కర్లు వరలక్ష్మి, లక్ష్మి కుమారి తదితరులు పాల్గొన్నారు.

**కొన్ని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి :**

పిహెచ్‌సి పరిధిలోని కోటవురట్ల మండలం పాములవాక తో పాటు, వేములపూడి లోని వేప చెట్టు వీధి, తో పాటు గతంలో జ్వరాలు అధి కంగా వచ్చిన ప్రాంతాలన్నీ గుర్తించి ప్రత్యేక మెడి కల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఓపి విభాగంలో రోగుల సంఖ్య ఎక్కువగానే ఉన్నందున హాస్పటల్లో సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉంటారని గుర్తించా లన్నారు. మెడికల్ క్యాంప్‌లో ఉన్నప్పటికీ ఆస్పత్రిలో విభాగానికి ఎటువంటి ఆటంకం కలగదని అన్నారు.

## భరణికంలో ఘనంగా శేఖర్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అధీప్ హాజరు



పరవాడ : పరవాడ మండలము భరణికము గ్రామంలో శుక్రవారము మండల వైసీపీ యూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టి శేఖర్ జన్మదిన వేడుకలు తన స్వగ్రహంలో అంగరంఫు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజ్ హజరైన్నారు.అయన సమక్షంలో శేఖర్ కేక్ కట్ చేసారు.అనంతరము జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనువాసురావు, మండల పార్టీ ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రదాన కార్య దర్శి చుక్కరామునాయుడు, ఎఫ్‌సిఐ మెంబర్ పైలసన్యాశిరాజు తథితర్లు కలిసి పుట్టినరోజుశు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బురద రాజు, వెన్నెల సన్యాశిరావు, బొద్దపు చిన్నారావు, బండారు రామారావు, పైలహరేష్, పైల టివి అప్పారావు, బొండా కనకారావు, భరణికము శేఖర్ యువసేన సభ్యులు మరియు మండ లములో గల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హెూమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవ స్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వన దుర్గమ్మ వారి ఆలయంలో శుక్రవారం ఘనంగా చండీ హెూమం నిర్వ హించారు. ఉదయం 9గం.లకు విఘ్నే శ్వరుని పూజా, పుణ్య వచనం అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహిం చారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్య క్రమాలు చల్లపల్లి ప్రసాద్ శర్మ,కోంపెల్ల మూర్తి. కూచిబోట్ల ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఈవో వీ.త్రినాథరావు, ఏసి రమేష్ బాబు, ఏఈవో ప్రసాద్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. వేద పండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### తురకబడి ప్రధానోపాధ్యాయుడు బెన్నయ్యకు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నర్సీపట్నం : మండలంలోని తురకబడి (యంపిపియస్) ప్రదానో పాధ్యాయులు పి.బెన్నయ్యకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అవంతి శ్రీనివాషు, యంపిబివి సత్యవతి, కలెక్టర్ వినయ్‌కుమార్, ఈఓ లింగేశ్వరరెడ్డి ప్రశంశాపత్రాన్ని అందజేషి గౌరవించారు. ఈ సంద ర్భంగా పాఠశాలలో పిల్లలు, వారి తలిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

## జీనబాడు ఆశ్రమ పాఠశాలకు వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలి

అనంతగిరి : అనంతగిరి మండలంలో గల జీ నాబార్డు ఆశ్రమ పాఠశాలలో వాచ్మెన్ ఏర్పాటు చేయాలని విద్యార్థినుల తల్లి దండ్రులు కోరుతున్నారు బాలికల పాఠశాల అయినప్పటికీ ఇక్కడ వాచ్మెన్ లేరు దీంతో రాత్రివేళలో వసతి గృహంలోకి ఎవరూ ప్రవేశించకుండా చూసుకునే వారు లేరని విద్యార్థినిల తల్లి దండ్రులు అంటున్నారు బాలికల పాఠశాల కావడంతో తమకు ఇబ్బందిగా ఉందని వేరే గత్యంతరం లేకపోవడంతో రాత్రి వేళల్లో వసతిగృహాన్ని చూసుకుంటామని ఉపాధ్యాయులు చెబుతున్నారు బాలికల పాఠశాల కావడంతో ఇబ్బందులు తలెత్తకుండా వాచ్ మెన్ ఏర్పాటు చేయాలని స్థానికులు సైతం కోరుతున్నారు.

## ఆంధ్రబ్యాంక్‌ను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా




అచ్యుతాపురం : ఆంధ్రబ్యాంక్‌ను యూనియన్ బ్యాంక్‌లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక యూనియన్ బ్యాంక్ ఎదుట దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కన్వినర్ రొంగలి రాము మాట్లాడుతూ ఆంధ్రబ్యాంక్ ను యూనియన్ బ్యాంక్ లో విలీన ప్రక్రియ నిలుపు దల చేయాలని లేకపోతె ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ నిజాయితీ

విజయనగరం : జిల్లాలో ఓ బాధితురాలు పోగొట్టుకున్న ఐదు తులాల బంగారు నగలు ఆటో డ్రైవర్ నిజాయితీతో పోలీసుల చొరవతో సంబంధిత వ్యక్తికి చేరాయి. ఎస్పీ బి.రాజకుమారి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆటోడ్రైవర్‌ను అభినం దించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గరుగుబిల్లి మండలం రావివలస గ్రామానికి చెందిన గుమ్మ గౌరి రెండు రోజుల క్రితం తగరపువలస నుంచి విజయనగరానికి తన భర్తతో కలిసి మోటారు సైకిల్‌పై వస్తుండగా, మార్గంలో కురిసిన భారీ వర్షంతో ఆమెను, పిల్లలను, లగేజ్‌తో సహా విజయనగరం వెళ్తున్న ఆటోలో ఎక్కించారు. ఆటో విజయనగరం చేరుకున్న తర్వాత తన సొంత ఊరు వెళ్లే క్రమంలో గౌరి తన వెంట తీసుకువచ్చిన లగేజ్‌ను ఆటోలోనే విడిచిపెట్టి తొందరలో వెళ్లిపోయారు.ఆటో డ్రైవర్ రాజాపులోవకు చెందిన కొత్త శ్రీను ఆటోలో లగేజ్‌ను పరిశీలించి, అందులో గల బంగారు నగలను గుర్తించి, వన్‌టౌన్ పోలీసులకు బ్యాగ్‌ను అందజేసి, విషయాన్ని తెలియజేశాడు.

### అలీబాబా యొక్క దాతృత్వ ఆర్మ్ విద్యకు మద్దతుగా

## భారతదేశంలో 2వ దాతృత్వ ఫోరము ఏర్పాటు

విశాఖపట్నం : యూసీ వెబ్‌కు చెందిన అలీబాబా గ్రూప్‌లో భాగమైన అలీబాబా దాతృత్వ సంస్థ తాజాగా రెండవ ఫిలాంత్రఫీ ఫోరంను ఏర్పాటుచేసింది. దేశంలో విద్యకు చేయూతనందించేందుకు ఫోరం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా యూనీవెబ్ గ్లోబల్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ హుయాన్ యంగ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే తొలి ఇంటర్నెట్ కంపెనీ అయిన అలీబాబా తన సామాజిక బాధ్య తను కూడా నెరవేరుస్తుంటుంది. ఇంటర్నెట్ ప్లస్ దాదత్వం అనే లక్ష్యంతో పలు కార్యక్రమాలను చేపడుతోంది. దీనిలో భాగంగానే అప్పుడు ఇంటర్నెటను ఇండియన్ మార్కెటికు మరింత చేరువ చేసేలా ప్రయత్నాలు సాగిస్తోంది. అలాగే దేశంలో డిజిటల్ గ్రూప్ ను పూరించేందుకు అలీ బాబా సంస్థ తనవంతు కృషిచేస్తున్నదని అన్నారు.

### 9న ప్రత్తిపాడు బార్ న్యాయవాదులు

## కోర్టు విధులకు బహిష్కరణ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఈ నెల 9వ తేదీన కోర్టు విధులు బహిష్కరణకు న్యాయవాదుల వృత్తికి ఇబ్బంది కల్గించే విధంగా కేంద్ర ప్రభుత్వం అడ్వకేట్ ఏక్ట్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును అమరావతి నుండి తరలించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎస్.వి.సంజయ్ కుమార్ ను హర్యానా హైకోర్టు కు బదిలీ కి వ్యతిరేకంగా కోర్టు విధులు పరిష్కరిస్తున్నట్లు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుగతా.శివ తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆకాశపు.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పి.ఎస్.పేటలో భక్తిశ్రద్ధలతో

## సామూహిక లక్ష కుంకుమార్చన



పి.ఎస్.పేటలో సామూహిక లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

చోడవరం : చోడవరం పంచాయతీ శివారు పి.ఎస్. పేట గ్రామంలోని లక్ష్మీ గణపతి ఆలయంలో సామూహిక లక్ష కుంకు మార్చన కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. ఆలయ అర్చ కులు ఆరవెల్లి వెంకట నరసింహాఛార్యుల ఆధ్వర్యంలో జరిగిన కుంకుమార్చనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక శ్రీ వైష్ణవి శ్రీ సీతారామ డ్వాక్రా మహజళలచేలలితా సహస్ర నామ పారాయణం, భజన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం ఛైర్మన్ పుట్రేవు శ్యామ్ ప్రసాద్, అర్చకులు గోపాలా ఛార్యులు, గోవిందా ఛార్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాట జంగాలపాలెంలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ



సబ్బవరం : మండలంలోని బాట జంగాల పాలెం గ్రామం లోని మండల ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో గురు పూజోత్సవ వేడుకులను పురస్క రించుకుని డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణ విగ్రహ ఆవిష్క రణ జరిగింది. ఈ విగ్రహం ప్రముఖ పారిశ్రామిక వేత్త సీనియర్ టిడిపి నాయకులు భర్నికాన బాబూరావు ఆర్థిక సహాయంతో సొంత నిధులతోన సమకూర్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణ విగ్ర హాన్ని ఎంపిడిఓ రమేష్ నాయుడు, ఎమ్ఈఓ మధుమూర్తి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షర జ్ఞానాన్ని అందించే అపరబ్రహ్మ గురుదేవులుగా పూజింపబడేది ఒక ఉపాధ్యాయుడేనని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలతో ప్రతీ ఒక్కరూ నడవాలని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో జానపద సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి బి.వి రమణ, జెర్సి డెయిరీ ఎమ్‌డి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి ఎస్.ముత్యాలనాయుడు, ఉపసర్పంచ్ కాపుశెట్టి వెంకట్, హెచ్ఎమ్ పి.తమ్మారావు, పడాల వెంకటరమణ, బలిరెడ్డి రామచంద్రం, బోళెం బుర్రాజు తదితరులు పాల్గొన్నారు.

### పాదయాత్రలో ఇచ్చిన హామీలను

# 85శాతం నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : నగర పార్టీ కార్యాలయం లో నగర పార్టీ అధ్యక్షులు సి.హెచ్.వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యాలు ముత్తంశేట్టి శ్రీనివాసరావు (అవంతీ) మీడియా సమావేశం జరిగింది. పాదయాత్రలో ఇచ్చిన హామీలను 85 శాతం ముఖ్యమంత్రి జగన్ నెరవేర్చారు. గత ప్రభుత్వం ఎన్నికలకు మూడు నెలల ముందు హామీలు గుర్తుకు వచ్చేవి. అమ్మఒడి, స్థానికలకు ఉద్యోగాలు, ఆరోగ్యశ్రీ, సచివాలయ ఉద్యోగాలు వంటివి జగన్ సమర్థతకు నిదర్శనం. టెండర్లు ఖరారుపై జ్యూడిషియల్ కమిటీ వేసుకున్న ఘనత జగన్ దే. ఇసుకవల్లే టీడీపీ ఎన్నికల్లో ఓడిపోయింది. ఇసుక టెండర్లు జగన్ రద్దు చేయడంతో టీడీపీ నేతలకు నిద్ర పట్టడం లేదు. లోకేశ్ మాది తుగ్లక్ పాలన అంటున్నారు. తుగ్లక్ గురుంచి లోకేష్ కి తెలుసా.. మంగళగిరి ప్రజలు ఓడించినా లోకేష్ కి బుద్ధి రాలేదు. ఉద్దానంపై పవన్, బాబు..అందరూ స్టేట్ మెంట్స్ ఇచ్చారు. జగన్ పనులకు శంఖుస్థాపన చేశారు. ల్యాండ్ స్కాం పై గంటా ముఖ్యమంత్రి జగన్ కి లేఖ రాయడం నాటకం. భీమిలిలో బూచోళ్ళు గంటా అనుచరులే. మూడు నెలల్లో ప్రజలు మరచిపోతారు అనుకున్నారా. సిట్ రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు. చంద్రబాబు, లోకేష్, నారాయణలకు బినామీ గా ఉన్నారా..అందుకే బయట పెట్టలేదా.దొడ్డిదారిలో వైసీపీలోకా, బీజేపీలో కా వెళ్లాలని గంటా చూస్తున్నారు. జగన్ ఆలాంటి వారిని పార్టీలోకి రానీయరు.పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు బేహార్ బాస్కర్ రావు, శరగడం చిన్న అప్పల నాయుడు, పార్లమెంట్ సభ్యులు జి మాధవి , శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, యు.వి రమణ మూర్తి (కన్నబాబు రాజు), కర్ణం ధర్మ, భాగ్య లక్ష్మి, మాజీ శాసన సభ్యులు మళ్ళ విజయ ప్రసాద్, సమన్వయకర్తలు కే.కే రాజు, అక్కరమణి విజయ నిర్మల, రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి పక్కి దివాకర్ , ఎం కృష్ణ రాజు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి, జాన్ వెస్లీ, పార్టీ ముఖ్య నాయుకులు సత్తి రామక్రిషణ్ రెడ్డి, ఐ.హెచ్ ఫరూక్, ప్రేమ బాబు, పార్లమెంట్, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు పిలా వెంకట లక్ష్మి, కే రామన్న పాత్రుడు, షరీఫ్, శ్రీ రాధా, రెయ్యి వెంకట రామణ, బోని శివ రామ కృష్ణ, శేశికల, శ్రీనివాస గౌడ్, సన్నీ కృష్ణ, మాజీ కార్పొరేటర్ దాడి సత్యనారాయణ, రాష్ట్ర అనుబంధ విభాగాల సభ్యులు శ్రీదేవి, ముఖ్య నాయుకులు శ్రీధర్, బి శ్రీనివాస్, చుక్కర శేకర్ తదితరాలు పాల్గొన్నారు.

### కె.కె.రాజు ను కలిసిన

## మాదిగ రాజికీయ పోరాట సమితి నాయకులు



సీతమ్మధార : మాదిగ రాజికియ పోరాట సమితి నాయకులు శుక్రవారం కె కె రాజు కార్యా లయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడం హర్షనీయం అని మాదిగ రాజికియ పోరాట సమితి అర్బన్ అధ్యక్షుడు గణేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా అధ్యక్షలు ఎమ్ డి రాజ్ జె లక్ష్మి నారాయణ, వి వేణు, లక్ష్మయ్య, జి.శ్రీను వి పెద్దాడ ,రమేశ్,సురేశ్ దాసరి శ్రీను, చక్రపాణి అఖల్ దేవిశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీక్షేత్రమ్‌లో ధాన్యలక్ష్మీకి ప్రత్యేక పూజలు

ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో శుక్రవారం ఉదయం ధాన్యలక్ష్మీకి ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయం ప్రధాన అర్చకులు చామర్తి రమేష్, భద్రం విద్యాసాగర్‌ల ఆధ్వర్యంలో ధాన్యలక్ష్మీకి వేదమంత్రాల నడుమ స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన గావించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ మన్నే, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి కిసాన్ మన్ ధన్ యోజన పథకంలో రైతులు పేరులు నమోదు చేసుకోవాలి

భీమునిపట్నం: భీమిలి మండలం కాపులుప్పాడ గ్రామ పంచాయతీ కార్యాలయం లో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో గ్రామ వాలంటిర్ లకు మరియు రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ మన్ దన్ యోజన పథకం గురించి మండల వ్యవసాయ అధికారిని సి.హెచ్. సంధ్యా రత్నప్రభ వివరించారు.

ఈ పథకంలో 18 నుంచి 40 సంవత్సరాల మద్య వయసు గల రైతులు తమ వివరాలను మీ సేవా కేంద్రం లో నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ పదకంలో ప్రతీ నెల ఏబై ఐదు రూపాయలు నుండి రెండు వందల వరకు రైతు వయసు బట్టి ప్రీమియం కట్టు కోవాలి రైతు కట్టిన ప్రీమియం కు ప్రభుత్వం కూడా అంతే డబ్బు కడుతుందని. ఈ విదంగా ప్రీమియం కట్టుకుంటే పోతే రైతు కి అరవై ఏళ్ళు నుండి ప్రతినెల మూడు వేలు పెన్షన్ గా పొందుతారని.

కావున రైతు లందరూ ఈ పథకంలో చేరాలని తెలియజేసారు.ఈ ఈ కార్యక్రమం లో ఆత్మ ఎ.టి.ఎం. అనూష ,ఎం.పి.ఇ.వో. సి. హెచ్. శ్రీనివాస్, తదిరులు పాల్గొన్నారు.




# నేడు స్వరచక్రవర్తి జాతీయ పురస్కార ప్రదానోత్సవం



విశాఖపట్నం: పురస్కార గ్రహీత ప్రముఖ సినీ నేపథ్య గాయకులూ మనో (నాగూర్ బాబు). హాజరుకానున్న సంగీత దర్శకులు కోటి, పర్యాటక శాఖ మాత్యులు అవంతి,వీ ఎంఆర్ డీ చైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాస్. పాల్గొనున్న 12 మంది గాయకులు. పాత కాలపు అభినేత్రులను ను గుర్తు చేసే విధంగా ప్రత్యేక షో. అందరికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్న నిర్వాహకులు. నగరంలోని కీస్ హోటల్ లో జరిగిన పాత్రికేయ సమావేశంలో అవార్డు ఆవిష్కరించిన అనంతరం వీటీమ్ చైర్మన్ వీరుమామ మాట్లడుతూ స్వర చక్రవర్తి జాతీయ పురస్కారాన్ని ఈసంవత్సరం నుండి ప్రతి ఏటా నిర్వహిస్తాం అని సంగీత దర్శకులు సాలూరి కోటి ప్రోద్బలంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, చక్రవర్తి గారు అందించిన ఎంతో మంది ఆణిముత్యాలు ఈరోజు అగ్రగామి సంగీత దర్శకులు గా వెలుగుతున్నారని, అలాంటి సంగీత దర్శకుల పేరు మీద ఇటువంటి కార్యక్రమం చేసే అదృష్టం కలిగించినందుకు కోటి కి ఎప్పుడు రుణపది ఉంటానని తెలిపారు. ప్రముఖ యూట్యూబ్ మరి సినీ నేపథ్య గాయని బేబీ మాట్లాడుతూ ఎక్కడో ఉన్న తనని మట్టిలోని మాణిక్యం లా కోటిగారు ప్రోత్సహించారని, ఈరోజు న చాలా మంది సంగీత దర్శకులతో పాడటం చాలా ఆనందం గా ఉందని అన్నారు. విశాఖ లో మొట్ట మొదటి సారి ఇద్దరు సంగీత దిగ్గజాలతో పాడటం చాలా ఆనందం గా అందని ,ఇటువంటి అవకాశం ఇచ్చిన వీరుమామకి కృతజ్ఞతలని తెలిపారు. గుప్తేషు మాట్లాడుతూ వీరుమామ చేసే ప్రత్య్ కార్యక్రమం ఎంతో అద్భుతంగా ఉంటా యని, అందుకే మేము ఈ కార్యక్రమం లో పేరం గ్రూపు తరపున పాల్గొంటున్నామని, గో కబీ సందీప్ మాట్లాడ్తూ ఇటువంటి కార్యక్రమాలు విశాఖ లో ఇంకా ఎన్నో జరగాలని, సుమారు 12 మంది సంగీత గాయకులూ పాడే ఈ కార్యక్రమం ఎంతో అద్భుతంగా జరుగుతుందని వైజాగ్ కార్ బజార్ ప్రతాప్ అన్నారు. కార్యక్రమం లో గణేష్ ఫార్వార్డర్స్ రాజు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



భీమునిపట్నం: దేశానికి విలువల తో కూడిన నవ సమాజాన్ని అందించడంలో ఉపాధ్యాయులేే కీలక పాత్ర పోషించాలని సాగర్ అసోసియేషన్ అధ్యక్షులు కోట మల్లికార్జున రావు అన్నారు. టీచర్స్ డే సందర్భంగా గుప్తా రోడ్ లో ఉన్న సాయి సదనం లో పట్టణంలో ఉన్న ఉత్తమ ఉపాధ్యాయులుగా సేవలం దిస్తున్న పి.ఎన్ యం హై స్కూల్ లెక్కలు మాస్టర్ వెరుపండ నాగ భూషణ్ రావు, రాయిప్పాలెం ప్రాధ మిక. పాటశాల హెచ్ ఎం రెడ్డిపల్లి అప్పలరాజు, మునిసిపల్ స్కూల్ టీచర్ మరగడ రామకృష్ణ,, సెంటాన్స్ స్కూల్ సిస్టర్ నవమి లను భీమిలి సెంటినెల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు చాగంటి సుబ్బారావు, సాగర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లి కార్జున్ రావు లు ఉపాధ్యాయులను సన్మానం చేసి జ్ఞాపికలు అందజేసారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవనాపు. అప్పలనాయుడు, బి బాలాజీ, కదిరి జగన్నాథం, ఎం.వి పార్వతీశం ఎల్. గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో వినతులపై స్పందించండి



విశాఖ సిటీ : ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతోందని విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చెంగలరావుపేట మసీద్ అల్లిపురం ఏరియాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన ప్రజా దర్బార్ ప్రోగ్రాంలో ప్రధానంగా వచ్చిన సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించారు. ముఖ్యంగా అనారోగ్యానికి గురై కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తన్విష్ (చెస్ట్ ఇన్ఫెక్షన్), టౌన్ కొత్త రోడ్, కె.అప్పల రాజు, (ఆర్థో సమస్య), రమణమ్మ, (లివర్ సమస్య), కాదంబరివారి వీధి, సి.హెచ్.అప్పల రాజు, (కిడ్నీ సమస్య) బాధితులకు సరైన వైద్య చికిత్స అందించాలని కె.జి. హెచ్ సూపరింటెండెంట్ అర్జున్, సంబంధిత డాక్టర్లని పిలిపించి ఆదేశాలు జారీచేశారు.

# స్కిల్ కనక్ట్ డ్రైవ్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



నర్సీపట్నం: స్కిల్ కనక్ట్ డ్రైవ్‌ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు కోరారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్కిల్ కనక్ట్ డ్రైవ్‌కు అపూర్వ స్పందన లభించింది. ఈ డ్రైవ్‌కు 122 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 47 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న వడ్డాది జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని సూచించారు. అనంతరం రిషి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె.సతీష్ ఎంపికైన వారికి ఆర్డర్ లెటర్స్‌ను అందజేశారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్ని నిర్వహించాలని దీనికి తమ సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.రమేష్, కళాశాల సిబ్బంది, ఎపిఎస్-ఎస్‌డిసి కోఆర్డినేటర్ ఎ.నాగరాజు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టుకు సన్మానం



నర్సీపట్నం: వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టు దినోత్సవం సందర్భంగా సీనియర్ పాత్రికేయులు పివి.సత్యనారాయణరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు వెలగా నారాయణరావు, పలుకూరి రాజా, గ్రంధి తాతాజీ, దేవత అరుణ, రమేష్ పాల్గొన్నారు.

# టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీ కార్యవర్గం ఎన్నిక



రోలుగుంట: రోలుగుంట మండలం టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి 150 మంది సభ్యులతో కలిసి కార్యవర్గం ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా చింతల రాజు, కార్యదర్శి కొమ్మన గోవింద్, ఉపాధ్యక్షులుగా శరకాపు రమణ, కోశాధికారి సరోజిని, సహాయ కార్యదర్శి తణుకు లక్ష్మి, డైరెక్టర్లు చింతాడ శ్రీనివాసరావు, బద్దెం దేవి, చుక్క రమణ, పండూరి సత్యనారాయణ, యర్రంశెట్టి సత్య నారాయణలను ఎంపికయ్యారు.

# గ్రామంలో రైతులు సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి



సబ్బవరం : సబ్బవరం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని విశాఖపట్నం సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచా లకులు పి.కోటేశ్వరరావు మండలంలోని అమృతపురం గ్రామంలో శుక్రవారం కోరారు. గ్రామ వాలంటీర్లు రైతులను సమావేశపరిచి వైఎస్సార్ రైతు భరోసా పథకం మరియు పిఎమ్ కిసాన్ మాన్ ధన్ పథకాల గురించి వివరించారు. భూమి లేని కౌలు రైతులు కూడా రైతు భరోసా పథకాన్ని ప్రభుత్వం వర్తింప చేసిందని, కావున భూమి లేకుండా ఉండి సాగుకు వ్యవసాయ భూమిని కౌలు కూలీ చేసుకున్న రైతులను గుర్తించి జాబితాలను తయారు చేయాలని సూచించారు. సాధారణ రైతులతో పాటు కౌలు రైతులను కూడా ఈ పథకంలో చేర్చడం మంచిదని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతుల కొరకు పింఛన్ పథకం, పిఎమ్ కిసాన్ మాన్ ధన్ పథకాన్ని భూమి కలిగి ఉన్న 18 నుండి 40 సంవత్సరాలు వయస్సు గల రైతులు మీ-సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పథకంలో రైతుల వయ్యస్సు బట్టి ప్రీమియంను 55 సం,,ల నుండి రూ.200 లు చెల్లిస్తే మిగిలిన 50% ప్రీమియంను ప్రభుత్వం చెల్లిస్తుందని రైతుకు సంవత్సరాలు వచ్చినప్పటి నుండి 3 వేలు రైతుకు పింఛనుగా నెలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ, ఏఈఓ బాలరాజు, శ్యామల, జయచంద్ర, హేమలత, నాయకులు బైలపూడి రామారావు, సింగంపల్లి సన్యాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనధికార ఫ్లెక్సీలను తొలగించాలి

నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడపడితే అనధికార ఫ్లెక్సీలు వెలిశాయని, ఫ్లెక్సీల వలన పట్టణ సుందరీకరణకు వాహన చోదకులకు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగు తున్నదున వాటిని వ్యక్తిగతంగా కానీ, పార్టీ పరంగా గానీ ఎవరికి వారే స్వయ ంగా వెంటనే తొలగించాలని నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి కోరారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నందు వల్ల పారిశుద్య పనులకు అంతరాయం ఏర్పడుతుందని పట్టణంలో గల అన్ని రకాల ఫ్లెక్సీలు ఎవరైతే పెట్టారో వారందరూ తక్షణమే తొలగించాలన్నారు. లేనియెడల ఎటువంటి సమాచారం లేకుండా ఆ ఫ్లెక్సీలను పురపాలక సంఘంచే తొలగించడం జరుగుతుందన్నారు.

# 3వ జాతీయ జూనియర్ బాక్సింగ్ పోటీలకు కోచ్‌గా అబ్బు



నర్సీపట్నం : 3వ జాతీయ మహిళా బాక్సింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ టీం కోచ్‌గా కె.అబ్బు ఎంపికయ్యారు. ఈ నెల 8 నుంచి 13 వరకు నేషనల్ బాకర్సింగ్ అకాడమీ రోహతక్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హర్యానాలో జరుగుతున్న పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి 137 మంది మహిళా బాక్సర్లు హాజరవుతున్నారు. వీరిని టీం కోచ్‌గా కె.అబ్బు నర్సీపట్నం నుండి వెళ్లడం విశేషం. ఈ పోటీలకు నర్సీపట్నం నుండి కోలుకుల కృష్ణవేణి(63 కేజీలు), కుమ్మరి అనిత(75కేజీలు) హాజరవుతున్నారు.

వీరు నేషనల్‌లో పతకాలు సాధించాలని చైర్మన్, డైరెక్టర్లు వెలగా నారాయణరావు, బంగారునాయుడు, వుడా రాము, బత్తుల శ్యామల, రత్నకుమారిలు కోరారు.

# దివ్యాంగులకు బస్ పాస్‌లు పంపిణి



భీమునిపట్నం: స్థానిక అవంతీ క్యాంపు కార్యాలయం లో శుక్రవారం దివ్యంగులకు భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ ముత్తం శెట్టి మహేష్ మరియు వాల్తేరు డిపో మేనేజర్ గంగాధర్ రావు సహకారంతో బస్ పాస్ లుపంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బి.సి.సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు, దివ్యంగుల అధ్యక్షులు పీరుపల్లి కిరణ్, స్టూడెంట్స్ యానియన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, ఎల్ బి ఎం .కృష్ణ, మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# విఎంఆర్డిఏ ప్రతిష్ఠ నిలిచేలా టౌన్షిప్ అభివృద్ధి

## రాష్ట్ర పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖామంత్రి బొత్స సత్యనారాయణ



సిరిపురం: విఎంఆర్డిఏ అభివృద్ధికి గుర్తుగా నిలిచిపోయేలా టౌన్షిప్ అభివృద్ధి జరగాలని రాష్ట్ర పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు సూచించారు. శుక్రవారం మంత్రి బొత్స విఎంఆర్డిఏ కమిషనర్ కోటేశ్వర రావు, జీవీఎంసీ కమిషనర్ సృజన తో కలసి బీచ్ రోడ్‌లో గల రాజీవ్ స్మృతిభవన్‌ను సందర్శించారు. ఇంటెగ్రటెడ్ ప్రాజెక్టు వివరాలపై అరా తీశారు. అనంతరం విఎంఆర్డిఏ కార్యలయంలో, పార్లమెంట్ సభ్యులు ఏం.వి.వి సత్యనారాయణ, ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావుతో కలసి సమావేశం నిర్వహించారు. విశాఖ వచె పర్యటకులను మళ్ళీ మళ్ళీ రప్పించేలా బీచ్ రోడ్ లో సుందరీకరణ పనులు చేపట్టాలని, కల్చరల్ అక్టివిటీఎస్ జరపాలని అందుకోసం ప్రణాళికలను తయారుచేయాలని జీవీఎంసీ, విఎంఆర్డిఏ కమిషనర్లకు ఆదేశించారు. విశాఖపట్నం అభివృద్ధి పై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని, అనేక సార్లు విశాఖ ప్రాజెక్టుల పై ఆరా తీసున్నారని, జీవీఎంసీ, విఎంఆర్డిఏ సంస్థలు వారి వారి ప్రాజెక్టుల వివరాలను సత్వరమే అందిస్తే ముఖ్యమంత్రి గారితో చర్చిస్తామని అన్నారు. ఎన్.ఏ.డి ఫ్లై ఓవర్ పనులపై కూడా సమీక్షిస్తున్నారని, ఈ వంతెన త్వర పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. త్వరలో విశాఖ ప్రాజెక్టుల పై అందరి కన్సల్టెంట్ లతో సమావేశం ఏర్పాటు చేద్దామని అందుకు వివరాలన్నీ సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్, సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, ఆర్కిటెక్ట్ శ్రీనివాస మూర్తి, ఇతర అధికారులు హాజరైనరు.

# గోవాడ షుగర్స్ అభివృద్ధికి కృషి చేస్తా

**గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ అభినందన సమావేశంలో**

**చోడవరం ఎమ్మెల్యే - కరణం ధర్మశ్రీ**




చోడవరం : చోడవరం షుగర్ ప్యాక్టరీ అభివృద్ధి, కార్మికులు, రైతు సోదరుల శ్రేయస్సే ధ్యేయంగా కృషి చేస్తానని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. ఫ్యాక్టరీ కార్మిక యూనియన్ గుర్తింపు నాయకులుగా మూడవ సారి హ్యాట్రిక్ విజయం సాధించిన గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబు ఆధ్వర్యంలో కర్మాగారం ఆవరణలో ఎమ్మెల్యే ధర్మశ్రీ అభినందన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన తనకు ఫ్యాక్టరీ కార్మికులు, రైతుల సమస్యలు తెలుసని, వాటిని పరిష్కరించి, ఫ్యాక్టరీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కార్మికులకు అండగా ఉంటానన్నారు. రాష్ట్రంలో 18 షుగర్ ఫ్యాక్టరీలు ఉండగా గోవాడ షుగర్సు 3వ స్థానంలో ఉందని, దీనిని ప్రథమ స్థానంలో నిలిపడమే ధ్యేయంగా పనిచేస్తానని, 169 కోట్ల అప్పులలో ఉన్న ఫ్యాక్టరీ పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి దశల వారీగా గాడీలో పెడతానని, రాజకీయాలకు అతీతంగా కార్మికులంతా సమిష్టి కృషితో ఫ్యాక్టరీని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంతకు ముందు ఎమ్మెల్యే ధర్మశ్రీని ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబు, పి.ఎస్. నాయుడు, కనిశెట్టి ఈశ్వరరావు, ఫ్యాక్టరీ యం.డి. విక్టర్ రాజు, ఫ్యాక్టరీ అధికారులు రామ చంద్రరాజు, చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు ఎమ్మెల్యే ధర్మశ్రీని గజమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి, నాయకులు పల్లా నరసింగరావు, ఎం. అప్పలనాయుడు, దొండా రాంబాబు, మూడెడ్ల శంకరరావు, చందు రాంబాబు, శరగడం సిమ్మునాయుడు, బొడ్డేడ సూర్యనారాయణ, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, మొల్లి సోమునాయుడు, మొల్లి ప్రసాదు, రాపేటి నగేశ్వరరావు, దొడ్డి హనుమంతరావు, ఓరుగంటి నెహ్రూ, శరగడం రామకృష్ణ, శరగడం నాగేశ్వరరావు, సకలా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆరోగ్యం మెరుగు పడితేనే వైద్యవృత్తికి సార్ధకత

## ఎమ్‌బిబిఎస్ నూతన విద్యార్ధులతో గీతం అధ్యక్షుడు శ్రీభరత్




విశాఖపట్నం: దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు సంపూర్ణంగా అందాలన్న ఉద్దేశ్యంలో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎమ్‌సిఐ) నిబంధనలు రూపొందించిందని వాస్తవానికి గ్రామీణ భారతంలో వైద్యం ఇంకా అందని ద్రాక్షగానే ఉందని ఈ పరిస్థితి మెరుగుపడినప్పుడే వైద్య వృత్తికి సార్ధకత అని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాలలో 2019-20 ఎంబిబిఎస్ విద్యాసంవత్సరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. వైద్య విద్యార్ధులు బహుముఖ ప్రజ్ఞతో వృత్తిలో రాణించాలని ముఖ్యంగా ఇతర శాస్త్రాలకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులతో పెరుగుతున్న కొత్త రోగాలపైనా దృష్టి సారించాలన్నారు. ఇంజనీరింగ్, లా, ఆర్కిటెక్చర్, ఫార్మశీ, మేనేజ్‌మెంట్ వంటి విభాగాలు గల గీతంలో వైద్య విద్యను అభ్యసించడం అరుదైన అవకాశంగా తీసుకుని సంయుక్త అద్యయనాలు చేపట్టాలని కోరారు.

విశిష్ఠ అతిధిగా హాజరైన ప్రముఖ వైద్య నిపుణుడు జి. సుబ్బారావు మాట్లాడుతూ ఎమ్‌బిబిఎస్‌లో నేర్చుకునే ప్రాథమిక అంశాలు వైద్యులు జీవితాంతం గుర్తుంచుకోవాలని, ఇంటర్‌మిడియట్‌లో అధిక ఉత్తీర్ణత సాధించడానికి చూపే శ్రద్ధ వైద్య విద్యాలోనూ కొనసాగించాలన్నారు. మానవ శరీర ధర్మశాస్త్రం గూర్తి తెలుసుకోవడమే వైద్య విద్యలో ఉన్నతమైనదన్నారు.



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ వైద్యవృత్తిలోని వారిపై సామాజిక బాద్యత ఉందని, ఎంబిబిఎస్ వంటి వృత్తి విద్యను అభ్యసించే విద్యార్థులు తల్లితండ్రుల ఆకాంక్షల సాధనతో పాటు సేవాభావం కలిగి ఉండాలన్నారు.జిమ్‌సర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.జయ ప్రకాష్‌బాబు మాట్లాడుతూ దేశంలోని 19 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఈ ఏడాది గీతం ఎంబిబిస్ కోర్సులో ప్రవేశం పొందారని తెలిపారు. జిమ్‌సర్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్యామప్రసాద్, ఫౌండేషన్ కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు వైద్య విద్య ఉన్నతిని తెలిపారు.

ఈ సందర్భంగా ఎంబిబిఎస్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ తెల్లకోటును అందజేశారు. అనంతరం విద్యార్థులు వైద్య వృత్తిని సేవాభావంతో చేపడతామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు, జిమ్‌సర్ సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

## వైస్ అడ్మిరల్ అతుల్‌కుమార్‌ను కలిసిన విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ ద్రోణంరాజు



బీచ్ రోడ్డులో చేపట్టబోయే ఇంటిగ్రేటెడ్ మ్యూజియం టూరిజం కాంప్లెక్స్ ప్రాజెక్ట్ మీద ఈస్టర్న్ నావల్ కమాండ్ హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లో పాల్గొన్న విఎంఆర్‌డిఎ ఛైర్పర్సన్ ద్రోణం రాజు శ్రీనివాసరావు,ఫ్లాగ్ ఆఫీసర్ కమెండేర్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ అతుల్ కుమార్ జైన్, చీఫ్ అఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ ఘోరమాడే, మెట్రోపాలిటన్ కమీషనర్ కోటేశ్వరరావు క్షుణ్ణముగా చర్చించినారు. ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్ట్ శ్రీనివాస మూర్తి, రామ్మోహన్ రావు, బలరామరాజు పాల్గొన్నారు.



విఎంఆర్‌డిఎ చైర్పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాసరావును కలిసి శుభాకాంక్షలు తెలియ జేస్తున్న విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి

## కేంద్ర మత్స్య శాఖ మంత్రిని కలిసిన మత్స్యకార సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్



విశాఖపట్నం: మత్స్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర మత్స్య శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ముఖ్య అతిథిగా స్థానిక మత్స్యకార నాయకులతో నోవాటెల్ హోటల్‌లో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేంద్ర మత్స్య శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన మత్స్యకారుల అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకి రామ్, కేంద్ర మత్స్య శాఖ మంత్రిని కలిసి కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖలో ఉన్న మత్స్యశాఖను విడదీసి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసినందుకు, సంవత్సరానికి ఐదు వేల కోట్ల రూపాయల చొప్పున ఐదు సంవత్సరాలకు 25వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మత్స్య శాఖకు కేటాయించినందుకు, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక ధన్యవాదాలు ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల తరపున తెలియజేశారు.

# చిన్నారుల విద్యకు పౌష్ఠికాహారం ముఖ్యం

## అక్షయ పాత్ర సంస్థ హైటెక్ కేంద్రీయ వంట శాలను ప్రారంభించిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి



శ్రీకాకుళం : శ్రీకాకుళం మండలం సింగుపురం సమీపంలో నిర్మించిన అక్షయ పాత్ర సంస్థ హై టెక్ కేంద్రీయ వంట శాలను రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. జిల్లా పర్యటనకు శుక్ర వారం వచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి పలాస, ట్రిపుల్ ఐటి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం అక్షయ పాత్ర హై టెక్ కేంద్రీయ వంట శాలను ప్రారంభించారు. అరబిందో ఫార్మా లిమిటెడ్ సౌజన్యంతో రూ.9 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. ఈ కేంద్రీయ వంటశాల నుండి 25 వేల మంది విద్యార్థులకు ఆహారాన్ని అందించవచ్చును. కేంద్రీయ వంటశాలను ముఖ్య మంత్రి పరిశీలించి ఆహార పదార్థాలు తయారయ్యే విధానాన్ని పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ అధ్యక్షులు మరియు ఆహార పదార్థాల ప్రత్యేక ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస వివరించారు. ఆహార తయారీ విధానం నుండి ఆహార వంట పాత్రలను శుభ్ర పరిచే విధానం వరకు గల ప్రక్రియను వివరించారు. అనంతరం వంట సరుకుల నిల్వ జరిగే ప్రక్రియను తెలిపారు. చిన్నారులకు ఆహారాన్ని అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఆహారం లేని కారాణంగా విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో పౌండేషన్ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆహార పదార్థాల తయారీలో ఆధునాతన సాంకేతికతో కూడిన పాత్రలను వినియోగించడం జరుగుతోందని చెప్పారు. దేశంలో 12 రాష్ట్రాల్లో 15,668 పాఠశాలల్లోగల 1.76 మిలియన్ చిన్నారులకు ఆహారాన్ని అందిస్తున్నామని వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ లో 612 పాఠశాలలు, 9,500 అంగన్వాడీ కేంద్రాలలోగల 1.51 లక్షల చిన్నారులకు ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని వివరించారు. పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు చక్కని పౌష్టిక ఆహారాన్ని అందించాలని తద్వారా వారిలో చురుకుదనం పెరగాలని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సూచించారు. మంచి కార్యక్రమమని అభినందించారు. చిన్నారుల విద్యకు పౌష్టికాహారం అతి ముఖ్యమని అన్నారు. రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని చిన్నారులు ఉన్నత శిఖరాలకు చేరాలని ముఖ్య మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణ దాస్, శాసన సభ్యులు ధర్మాన ప్రసాద రావు, గొర్లె కిరణ్ కుమార్, శాసన సభ్యుడు డా. సీదిరి అప్పలరాజు, జిల్లా కలెక్టర్ జె నివాస్, ముఖ్య మంత్రి అదనపు కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి కె.చంద్ర కళ, రెవిన్యూడివిజనల్ అధికారి ఎం.వి.రమణ, బి.సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జి.రాజారావు, పూర్వ కేంద్ర మంత్రి డా.కిల్లి కృపారాణి, తదితరులు పాల్గొన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com